# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 11, ఏప్రిల్ 2026 16 పేజీలు




## పేద ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యం

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2వ పేజీలో...

# కేసీఆర్ వద్దకు మాజీ మంత్రి.. జీవన్ రెడ్డి

**ఎర్రబెల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చర్చలు**

**ఫామ్ హౌస్ లోకి స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పలువురు నాయకులు**





జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ కు మాజీ సీఎం కేసీఆర్ ను కలవడానికి శుక్రవారం జగిత్యాల నుండి బయలుదేరారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం కొద్ది రోజులు జాజి7 నియోజకవర్గంలో పర్యటిస్తానని ప్రజల సలహాలు సూచనలు తీసుకుంటానని తెలిపిన విషయం తెలిసింది. బి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరిక నుండి రాగానే మాజీ సీఎం కేసీఆర్ సూచనలు మేరకు కేటీఆర్ గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జద్చర్ల లోని నివాసానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరాలని మీ సేవలో పార్టీకి ఎంతో అవసరమని

2 లో..

# పోలీస్ జీతాల కుంభకోణంలో నిందితుల అరెస్ట్

**కరప్షన్ కేరాఫ్ సిపిఓ వెలుగులోకి రాని అక్రమాలెన్నో....!**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో గతంలో మరణించిన ఉద్యోగుల వివరాలను అడ్డు పెట్టుకుని, నకిలీ అకౌంట్ల ద్వారా సుమారు ఒక కోటి నలబై లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు సిపి గౌష్ ఆలం ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. కరీంనగర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోనీ పే సెక్షన్‌లో గతంలో పనిచేసిన నీలం రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్ , ప్రస్తుతం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఇతను తన విధుల్లో భాగంగా గతంలో మరణించిన ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్ల (సి. హెచ్. రవీందర్, కె. గంగస్వామి, కె. రవి) ఎంప్లాయీ ఐడీలను సేకరించాడు. వీరి పేర్లకు బదులుగా లావుడియా రవి, గంగరాజు చుక్కా, శంకర్ నామతాబాబ్ అనే ప్రయివేట్ వ్యక్తుల పేర్లతో కరీంనగర్‌లోని భగత్ నగర్ , బొమ్మకల్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ బ్రాంచీలలో నకిలీ ఖాతాలను సృష్టించాడు. ఈ ఖాతాలకు తన సొంత ఈమెయిల్ ఐడీలు, ఫోన్ నెంబర్లను లింక్ చేసి, జూన్ 2022 నుండి మార్చి 2026 వరకు ప్రతి నెలా నిబంధనలకు విరుద్ధంగా జీతాలు జమ అయ్యేలా ఏర్పాటు చేసుకున్నాడు. నకిలీ ఖాతాల్లో జమ అయిన డబ్బును రామ్మోహన్ ఏటీఎంల ద్వారా డ్రా చేయడమే కాకుండా, తన వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నాడు. అంతటితో ఆగకుండా ఈ నకిలీ జీతాల ఖాతాలపై లోన్లు కూడా పొంది, ప్రభుత్వ సొమ్ము నుండే ఈఎంఐలు చెల్లించబడేలా ఏర్పాటు



2 లో..

# కోఆప్షన్ కొలువుకు వేళాయె!

**రామగుండం నగరపాలక సంస్థలో సందడి శరవేగం**

**ఐదు స్థానాలకు పెరిగిన పోటీ.. ఆశావాహుల్లో ఉత్కంఠ**

గోదావరిఖని ,ప్రభాతవార్త :

రామగుండం నగరపాలక సంస్థలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ ముగియగానే రాజకీయ వేడి మరింత పెరిగింది. ఇప్పుడు అందరి దృష్టి కోఆప్షన్ సభ్యుల ఎంపికపై కేంద్రీకృతమైంది. పాలకవర్గంలో కీలకమైన ఐదుగురు సభ్యుల నియామకానికి సంబంధించి మున్సిపల్ యంత్రాంగం కసరత్తు వేగవంతం చేయడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద రాజకీయ కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం పాలకమండలి ఏర్పడిన నేపథ్యంలో, నిబంధనల ప్రకారం నెల రోజుల్లోపు ఈ కోఆప్షన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ఏర్పాట్లు దూసుకు పోతున్నాయి. ఈ ఐదు స్థానాల కోసం రాజకీయ పార్టీల్లో అంతర్గత పోటీ గట్టిగా నెలకొంది. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నాయకులు, పార్టీకి దీర్ఘకాలంగా

2వ పేజీలో...

## మాజీ సీఎం కేసీఆర్ వద్దకు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

### మొదటి పేజీ తరువాయి..

తెలుపడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలంగాణ ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రజాసేవ చేయడానికి బిఆర్ఎస్ పార్టీలో చేరుతానని పేర్కొన్నారు అందులో భాగంగానే శుక్రవారం జగిత్యాల తన ఇంటి నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ను ఎరవెల్లి లోనే తన ఫామ్ హౌస్ లో కలవడానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాజీ జెడ్పీ చైర్మన్ దావసంతా సురేష్ తో కలిసి ఫామ్ హౌస్ లోని మాజీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి కలిశారు. మొదట ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కి వెళ్ళగానే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పూల బోకేతో స్వాగతం పలికి ఫామ్ హౌస్ లోకి ఆహ్వానించారు మాజీ సీఎం కేసీఆర్ ను కలువ గానే ఇద్దరు ఆ లింగనము చేసుకొని మాజీ మంత్రి జీవన్ రెడ్డిని శాలువాతో కేసీఆర్ సన్మాన్ నించారు అనంతరం కేసీఆర్ ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి శాలువాతో సన్మానించి పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది.

## పోలీస్ జీతాల కుంభకోణంలో నిందితుల అరెస్ట్

### మొదటి పేజీ తరువాయి..

చేసుకున్నాడు. ఈ కుట్రలో నీలం రామ్మోహన్ (52)తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి. ముని రామయ్య(61) , ప్రైవేట్ వ్యక్తులు లావుడియా రవి(42)(వాచ్ మన్), చుక్కా గంగరాజు (33) (ప్రయివేట్ డైలీ డ్రైవర్), శంకర్ నామతాబాబ్(46) (మటన్ షాప్ కీపర్) సహకరించినట్లు విచారణలో ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందన్నారు. ఇటీవల జీతాల చెల్లింపుల్లో అనుమానాస్పద లావాదేవీలను గమనించిన సీపీ గౌస్ ఆలం విచారణ చేపట్టాలని ఏసీపీ టాస్క్ ఫోర్స్ వాసాలా సతీష్ ను ఆదేశించారు. విచారణలో రికార్డులను తారుమారు చేసి, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం చేకూర్చినట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో లోతైన దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని సీపీ తెలిపారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించి ప్రధాన సూత్రధారి అయిన హెడ్ కానిస్టేబుల్ నీలం రామ్మోహన్ తో పాటు, అతనికి సహకరించిన రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి. ముని రామయ్య, నకిలీ ఖాతాల సృష్టిలో భాగస్వాములైన ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు లావుడియా రవి(42)(వాచ్ మన్), చుక్కా గంగరాజు (33) (ప్రయివేట్ డైలీ డ్రైవర్), మరియు శంకర్ నామతాబాబ్(46) (మటన్ షాప్ కీపర్)ల ను న్యాయస్థానం ముందు హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించనున్నామని తెలిపారు. నిందితులనీలం రాం మోహన్ నుండి 34 తులాలబంగారు ఆభరణాలు ,రూ. 50,000 నగదు,మునిరామయ్య నుండి ఒక మొబైల్ ఫోన్ , ప్రభుత్వ సిమ్ కార్డు 18000 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే పోలీసు ఉద్యోగుల జీవిత బత్యాలు సర్వీస్ రికార్డుల్లో ఎంట్రీ కోసం పోలీసు మినీస్టీరియల్స్ సిబ్బంది పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఎప్పటినుంచో ఆరోపణలు ఉన్న ఉన్నతాధికారులు అటువైపుగా దృష్టి సారించకపోవడంతోనే ఈ అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ నుంచి అది ఉన్నతాధికారి స్థాయి వరకు జీతభత్యాలు సర్వీస్ రికార్డులు చేసే సెక్షన్స్ సిబ్బంది చేతులు తడపందే పనులు ముట్టారని ఈ అక్రమాలు వెలుగు చూసిన తర్వాత సిబ్బంది బాహాటంగానే చెప్పుకుంటున్నారు. అవార్డులు రివార్డులు సర్వీస్ బుక్ లో ఎంట్రీ చేసేందుకు కూడా డబ్బులు ఇవ్వాల్సి వస్తేదని ఫిర్యాదు చేస్తే ఉద్యోగానికి ఎక్కడ ముప్పుబాటిలుతుందోనని ఎవరు బయటికి చెప్పారని పోలీస్ సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా సిపిఓ కార్యాలయంలో జరిగే అక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే మరికొందరి ప్రమేయం బయటపడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.

## కోఆప్షన్ కొలువుకు వేళాయె!

### మొదటి పేజీ తరువాయి..

సేవలందించిన వారు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు ఈ కోఆప్షన్ పదవుల కోసం పైస్థాయి నాయకత్వాన్ని ఆశ్రయి స్తూ ప్రయత్నాలు ముమ్మురం చేశారు. ప్రతి ఒక్కరూ తమకు అవకాశం దక్కించుకోవాలని తీవ్రంగా కసరత్తు చేస్తుండటంతో ఆశావాహుల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. అర్హులకే ప్రాధాన్యం.. మున్సిపల్ చట్టం ప్రకారం కోఆప్షన్ సభ్యుల ఎంపికలో కొన్ని కీలక నిబంధనలు అమల్లో ఉన్నాయి. పట్టణాభివృద్ధి, పరిపాలనలో అనుభవం ఉన్నవారు, సామాజిక సేవలో చురుకుగా పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల్లో కనీసం ఇద్దరు మహిళలు ఉండటం తప్పనిసరి. అదనంగా ఒక స్థానాన్ని మైనారిటీ వర్గానికి కేటాయించడం కూడా నిబంధనలో భాగమే. ఈ క్రమంలో వివిధ వర్గాలకు చెందిన అభ్యర్థులు తమ అవకాశాలను బలపరచుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లతో పాటు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్న ఎమ్మెల్యే, ఎంపీలు కూడా ఓటు హక్కు వినియోగించనున్నారు. దీంతో ఈ కోఆప్షన్ ఎన్నికలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. ఓటింగ్‌లో ఎవరి మద్దతు ఎవరికి లభిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీల వ్యూహాలు.. రాజకీయ రణరంగంనగరపాలక సంస్థలో మేయర్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ, కోఆప్షన్ స్థానాలపై కూడా పూర్తి ఆధిపత్యం సాధించాలని వ్యూహాలు రచిస్తోంది. తమకు నమ్మకమైన నేతలను ఎంపిక చేయడం ద్వారా పాలనలో మరింత బలం పెంచుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ అవకాశాన్ని వదులుకోకుండా తమ మద్దతుదారులను బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అవసరమైతే క్రాస్ ఓటింగ్‌ను ప్రభావితం చేయాలని కూడా ఆలోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీల మధ్య వ్యూహ, ప్రతివ్యూహాలు ఉత్కంఠ రేపుతున్నాయి. జిల్లా స్థాయి నాయకత్వం కూడా ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అభ్యర్థుల ఎంపికలో సమతుల్యత పాటిస్తూ, సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. త్వరలో నోటిఫికేషన్.. పెరిగిన సందడిఇప్పటికే జిల్లా యంత్రాంగం కోఆప్షన్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించింది. కలెక్టర్ కార్యాలయం నుంచి త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని సమాచారం. నోటిఫికేషన్ వెలువడగానే అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో పాటు రాజకీయ సమీకరణలు మరింత స్పష్టతకు రానున్నాయి. కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆశావాహులు, వారి అనుచరులు సందడి చేస్తుండగా, రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. ఈ నెలాఖరు లోపు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి చేసి, కొత్త సభ్యులు బాధ్యతలు స్వీకరించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. మొత్తానికి, రామగుండం నగరపాలక సంస్థలో కోఆప్షన్ ఎన్నికలు స్థానిక రాజకీయాలకు కొత్త ఊపును తీసుకువస్తుండగా, ఎవరు ఆ ఐదు కీలక స్థానాలను దక్కించుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## భూ కబ్జాపై అధికారుల ఉక్కుపాదం

### అక్రమ నిర్మాణం కూల్చివేత..!

### ఇబ్రహీంపల్లిలో అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేసిన అధికారులు

### రెవెన్యూ, పోలీసుల సమన్వయంతో భూ ఆక్రమణ తొలగింపు

### బాధితుడికి జరిగిన సరైన న్యాయం..!

**కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీ శివారులో అక్రమంగా భూమిని కబ్జా చేసి నిర్మించిన కట్టడాన్ని రెవెన్యూ మరియు పోలీసు అధికారులు శుక్రవారం భారీ బందోబస్తు మధ్య కూల్చివేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఇబ్రహీంపల్లి గ్రామ శివారులోని ఒక వ్యక్తికి సంబంధించిన భూమిని పొట్టపోచం అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడు. అంతేకాకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అందులో గృహ నిర్మాణాన్ని కూడా చేపట్టాడు. దీనిపై బాధిత యజమాని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో సదరు భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సదరు భూమి పొట్ట పోచంకు చెందదని, అతను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేపట్టాడని స్పష్టమైంది. భూమి యొక్క అసలు యజమానిని గుర్తించిన అధికారులు, అక్రమంగా వెలిసిన నిర్మాణాన్ని తొలగించాలని నిర్ణయించారు. అక్రమ కట్టడం కూల్చివేత...రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సమన్వయంతో, జేసీబీ సాయంతో అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ఇతరుల భూములను లేదా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ కబ్జాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బాధితుడికి న్యాయం చేసిన అధికారులను దళిత సంఘాల నేతలు ఈ సందర్భంగా అభినందించారు.

## ఆర్ట్స్ కళాశాలలో యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహణ

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రజా పాలన – ప్రగతి పాలన" కార్యక్రమం భాగంగా యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించే. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటరీ విధానం కీలకస్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ నిర్వహణ విధానం, చర్చలశైలి, చట్టాల రూపకల్పన ప్రక్రియ గురించి యువతకు స్పష్టమైన అవగాహన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యువతలో బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు. యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు సభ్యులుగా, స్పీకర్ పాత్రలుగా వ్యవహరించి పార్లమెంటరీ చర్చలను అనుకరించారు. వివిధ సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు నిర్వహించి తమ వాక్చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యలపై అవగాహన, తర్కబద్ధ ఆలోచనాశక్తి మరింత బలపడు తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జితేందర్, డాక్టర్ సరిత, డాక్టర్ శేషు, శ్రీలత, డాక్టర్ సహీదా పర్వీన్, సరిత పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పేద ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షలతో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి జిల్లా



కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని, గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు, నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత, నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని, నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత మురళీధర్ రావు కుటుంబ సభ్యులకు, భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులు, ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, సరిపడా మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడబోమని, ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, సర్పంచ్ వీర్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ల పట్ల వివక్షను సహించబోము





### బిజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
ఆర్టిజన్ల పట్ల వివక్షను సహించబోమని బిజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి హెచ్చరించారు. శుక్రవారం మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరిన నేపథ్యంలో కందుల సంధ్యారాణి ఆ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బిజేపీ పార్టీ పక్షాన తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతూ ప్రమాదకర పరిస్థితుల్లో విధి నిర్వహణ చేస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ సెబ్ (ఏపీ సెబ్) నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారిని సెకండ్ గ్రేడ్ కార్మికులుగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో 1998 నుండి 2014 వరకు అనేక పర్యాయాలు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడున్న కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శించడం వారి శ్రమను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకులదేనని, కేవలం హామీలతో కాలయాపన చేయకుండా 12(3) ఒప్పందం ప్రకారం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం గడ్డపై కార్మికుల పక్షాన బిజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు అసెంబ్లీ నుండి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఆర్టిజన్ల జీవితాల్లో వెలుగులు నింపే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు చెల్లవని, సమాన పనికి సమాన గౌరవం దక్కాలని కోరుతూ ప్రభుత్వం దిగివచ్చే వరకు కార్మికులతో కలిసి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి, బండారి శ్యామ్ పటేల్, చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి, అల్చేరి గౌరీ శంకర్, శ్రీనివాస్, సంతోష్, సాయి పాల్గొన్నారు.

# సమాజానికి గంజాయి పెను ముప్పు.. ఎవరూ సాహసించవద్దు

### పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి వెల్లడి
### 20 కిలోల డ్రై గంజాయి పట్టివేత



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** సమాజానికి గంజాయి పెను ముప్పు అని, ఎవరూ ఇలాంటి పనులకు సాహసించవద్దని పెద్దపల్లి డీసీపీ తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ స్టేషన్ ఆవరణలో గోదావరిఖని ఏసీపీ రమేష్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు వివరాలను వెల్లడించారు. రామగుండం ఎసై సంధ్యారాణి అక్బర్ నగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రామగుండం రైల్వే స్టేషన్ నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన విపిన్ కుమార్, దీపక్, వికాస్ కుమార్ మరియు ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా 20 కిలోల డ్రై గంజాయి లభించిందని డీసీపీ వివరించారు. నిందితుల వద్ద నుండి 03 సెల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఒరిస్సాలో గంజాయి కొనుగోలు చేసి, కేరళ ఎక్స్‌ప్రెస్‌లో ఫరీదాబాద్‌కు తరలిస్తుండగా తనిఖీలకు భయపడి రామగుండంలో దిగారని విచారణలో తేలింది. గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

# యువతి అదృశ్యం..!

### పోలీసుల ఫిర్యాదు చేసిన తండ్రి



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**
కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన మల్యాల అలేఖ్య అనే మహిళ అదృశ్య మైందని ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..నిమ్మపల్లి గ్రామానికి చెందిన మల్యాల దేవయ్య రెండో కూతురు అలేఖ్యతో కలిసి కుటుంబ సభ్యులు గురువారం రాత్రి భోజనం చేసి నిద్రించారన్నారు. తెల్లవారుజామున తండ్రి దేవయ్య నిద్రలేచి చూసేసరికి అలేఖ్య కనపడలేదన్నారు. కూతురు కనిపించడం లేదని తండ్రి దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# పెద్దపల్లి కోర్టు సంచలన తీర్పు

### అల్లుడిని చంపిన మామకు జీవిత ఖైదు
### భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఘాతుకం
### నేరం రుజువు కావడంతో కటకటాల్లోకి 65 ఏళ్ల వృద్ధుడు

**జూలపల్లి,ప్రభాతవార్త:**
పెద్దపల్లి జిల్లా జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాచాపూర్ గ్రామంలో జరిగిన హత్య కేసులో నేరస్తుడు జాడి కనకయ్యకు పెద్దపల్లి కోర్టు జీవితకాల కఠిన కారాగార శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధించింది.తన భార్య శంకరవ్వతో అల్లుడైన చేత్తయ్య అలియాస్ అశోక్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో, 2024 ఆగస్టు 18న నిందితుడు పథకం ప్రకారం అల్లుడిని బండరాయి, ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేశాడు.మృతుడి కుమార్తె శారదా ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శ్రీధర్ కేసు నమోదు చేయగా,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.పెద్దపల్లి ప్రిన్సిపల్ జడ్జి కె.సునీత సాక్ష్యాధారాలను పరిశీలించి, నేరం రుజువు కావడంతో ఈ తీర్పును వెలువరించారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి బలమైన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డిసిపి బి.రాంరెడ్డి,ఏసీపీ జి. కృష్ణ,సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై సిహెచ్. సనత్ కుమార్, ఇతర కోర్టు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.

# మృతికి కారకుడైన వ్యక్తికి జైలు శిక్ష

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**
తాగిన మత్తులో అతివేగంగా, అజాగ్రత్తగా కారు నడిపి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టగా ఆ ప్రమాదంలో ఒకరి మృతికి కారకుడైన నిందితుడు వడ్నాల నవీన్ కుమార్ (33) కు ఆరు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6500 రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం చొప్పదండికి చెందిన వడ్లూరి లక్ష్మి ౹( 41) కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయాగా పనిచే స్తున్నది. ఆమె ప్రతిరోజు ఉదయం వచ్చి సాయంత్రం ఇంటికి వెళుతుంది.ఆ క్రమంలో 2021 ఫిబ్రవరి 18న రాత్రి పని ముగించుకొని చొప్పదండికి ఆటోలో వెళుతుండగా దారి మధ్యలో చీకట్ల లచ్చయ్య కట్టే మిషన్ వద్దకు చేరేసరికి ఎదురుగా కారును అతివేగంగా అజాగ్రత్తగా తాగిన మత్తులో నవీన్ నడుపుతూ ఆటోను గుద్దడంతో ఆటోలో ఉన్న లక్ష్మి ౹ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ సంఘటనపై చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేయగా, సిఐ నాగేశ్వరరావు దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు.సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి నిందితునికి జైలు శిక్ష,జరిమానా విధించారు.

# దేవాదాయ శాఖ ఉద్యోగి హఠాన్మరణం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
నగరంలోని సాయినగర్‌కు చెందిన దేవాదాయ శాఖ ఉద్యోగి ఉదయం కాలకృత్యాలకు వెళ్లి బాత్రూంలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌కు చెందిన పిట్టల అంజయ్య (56) స్థానిక సాయిబాబా దేవాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన ఆయన చాలా సేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లి చూడగా, అంజయ్య స్పృహతప్పి పడిపోయి ఉన్నారు.వెంటనే కుటుంబ సభ్యులు, పొరుగువారి సహాయంతో ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి భార్య పిట్టల లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.

# వివాహితపై అత్యాచారం ఘటనలో నిందితుడు అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
భర్తతో గొడవపడి ఒంటరిగా ఉంటున్న వివాహిత మహిళను బెదిరించి పలుమార్లు అత్యాచారం జరిపిన నిందితున్ని రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తీగలగుట్ట పల్లిలో నివాసం ఉంటున్న వివాహిత తన భర్తతో గొడవపడి గత ఆగస్టు నెలలో ఒక ఇంటినీ అద్దెకు తీసుకొని కొడుకుతో సహా ఉంటుంది. ప్రైవేటు విద్యాసంస్థలో ఉద్యోగం చేస్తుండగా గతంలో పరిచయం ఉన్న వ్యక్తి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అక్షయ్ కుమార్ 34 కారు డ్రైవర్ స్నేహం ఏర్పడింది. అక్షయ్ కుమార్ తరచూ ఆమె ఇంటికి వెళ్ళుచూ మనం ఇద్దరం కలిసి జీవించుదామని చెప్పగా ఆమె ఒప్పుకోలేదు. అక్షయ్ కుమార్ ఆమెను ఎలాగైనా లొంగదీసుకోవాలని ఒకరోజు మద్యం సేవించి రాత్రి సమయంలో ఆమెను నీతో నేను దిగిన ఫోటోలు భర్తకు తల్లిదండ్రులకు చూపించి బ్లాక్ మెయిల్ చేసి చంపుతానని బెదిరించి ఆమెను శారీరకంగా ఆమెకు లొంగదీసుకున్నాడు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన సమాచారంతో ఆమె దగ్గరికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు శుక్రవారం నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచి రిమాండ్ కు తరలించారు.

# కులనూరులో పనులను పరిశీలించిన డిఆర్డిఓ

**ఓదెల,ప్రభాతవార్త:**
పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఓదెల మండలం కొలనూరు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుచున్న ఎన్ఆర్ఈజీఎస్ పంట కాలువ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ పని జరుగుచున్న ప్రదేశములో తప్పకుండా టెంట్, మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్ లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించినారు.అలాగే కొలనూర్ గ్రామ పంచాయతీలో 600 జాబ్ కార్డులకు గాను 177 మంది మాత్రమే హాజరు అవుతున్నారు కావున లేబర్ ను పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.వి అనిల్ రెడ్డి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ జనార్ధన్,పంచాయతీ కార్యదర్శి శంకర్, కొలనురు మేటు యం స్వప్న,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ ప్రముఖ IT Company లో పార్కింగ్ ఏరియాలో పని చేయుటకు గార్డ్స్ కావలెను. జీతం 24400 (ESI PF కలుపుకుని). 12 Shift. Call - 9030111563

(Ro.No.1250)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# మన్నెగూడెంలో బీడీ కార్మికుల మహా ధర్నా

## - లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్

భీమారం, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో దేశాయి బీడీ కంపెనీ కార్యాలయం ముందు శుక్రవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింత భూమేశ్వర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు కుటీర పరిశ్రమలను కాపాడతామని, ఉపాధి అవకాశాలు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన పేర్కొన్నారు. కనీస వేతనాన్ని రూ.26వేలుగా నిర్ణయించాలని, రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ రూ.10వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 'చేయూత' పథకం కింద నెలకు రూ.4వేల జీవన భృతి అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మామిడి తిరుమల్, సీనియర్ కార్మికులు కళ్లెం కిషన్, రాములు, పురాణపు అంజయ్య, రమేష్, వెంకటి లింగం, కొట్టూరి రాము, మామిడి అంజయ్య, ఎర్రయ్య, రాజేశం, భూమయ్య, లక్ష్మణ్, నర్సయ్య, గంగరాజం, రుఖుమ్ బాయి, భాగ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జనగణన, భూ స్వాధీన పనులను పరిశీలకలెక్టర్ బి. సత్యప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కొనసాగుతున్న జనగణన, భూ స్వాధీన పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడి పనుల ప్రగతిని సమీక్షి ంచారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఖచ్చితమైన సమాచారం సేకరణకు అధికారులు కట్టుబడి పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి చేరుకొని సమగ్ర వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. భూ స్వాధీన ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, నిర్ణీత కాలపరిమితిలో అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పోరుమల్లలో జిల్లా వెటర్నరీ డాక్టర్ల సమావేశం

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వెటర్నరీ డాక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ పోరుమల్ల ప్రాంతంలో పశువుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో వాటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, శాస్త్రీయ పద్ధతుల్లో పెంపుదలపై రైతులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. పశువుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలపై కూడా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడి డాక్టర్ నరేష్, ఎడి శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, సర్పంచ్ గుయ్యి అంజన్న, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యుడు సత్యం, మిట్టపల్లి భూమారెడ్డి, మిట్టపల్లి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నూతన బస్సు సర్వీసు ప్రారంభం పట్ల హర్షం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామ ప్రజల, వడ్డెర కాలనీ వాసుల దశాబ్దాల కల నెరవేరింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్సు సర్వీసు కల నెరవేరడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఒడ్యాడ్ ఇప్పటి వరకు బస్టాండ్ వరకు మాత్రమే బస్సు రాకపోవడంతో వడ్డెర కాలనీ వాసులు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ గౌరవ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్డెర కాలనీ వరకు నూతన బస్సు సర్వీసు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బస్సుకు పాలాభిషేకం చేసి, పూలమాలలు, అరటి ఆకులతో అలంకరించి సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ బస్సు సర్వీసు ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు సులభంగా పట్టణాలకు చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంతెన భారత రాజేందర్, వార్డు సభ్యులు సూరు రమేష్, ఉడుగుల వివేక్, మేకల రాజేందర్, పంబల శంకర్, కరుకూరి రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి గంగారాజం, ఆవ సాగర్, కారోబార్ గంగనర్సయ్య, బద్ధం పెద్ద గంగారెడ్డి, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల తుర్కకాశ సంక్షేమ సంఘం ఏకగ్రీవం

కథలాపూర్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆదేశాల మేరకు శుక్రవారం కథలాపూర్ మండలంలో మండల. గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కథలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు గా సయ్యద్ హుస్సేన్. ఉపాధ్యక్షులుగా సయ్యద్ మోలానా. ప్రధాన కార్యదర్శి షేక్ రషీద్ సలహాదారులు.సయ్యద్ బాషు. క్యాషియర్.సయ్యద్ కమల్ ఎన్నిక కాగా కథలాపూర్ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు గా షేక్ కరీం ఉపాధ్యక్షులు షేక్ మాధర్ ప్రధాన కార్యదర్శి.షేక్ కాశీమ్ సలహాదారులు.!!! సయ్యద్ బాషు సయ్యద్ గోరేమియా క్యాషియర్సయ్యద్ బాబా ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సయ్యద్ అలీమ్, సయ్యద్ అలీ, షేక్ కరీం, సయ్యద్ షాదుల్ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనినూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కో ఆప్షన్ల ఎన్నికల కోసం 30 నామినేషన్ దరఖాస్తులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోఆప్షన్ ఎన్నిక కోసం ఇచ్చిన గడువు ఏప్రిల్ 10 వరకు ముగిసింది. కోరుట్ల మున్సిపాలిటీలో గల నాలుగు కోఆప్షన్ సభ్యుల కోసం మొత్తం 30 నామినేషన్ దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు.

## ఎస్సై దురుసుగా మాట్లాడారని బిజెపి నాయకుల ధర్నా

కథలాపూర్ ప్రభాతవార్త



గోరక్షకులకు మద్దతుగా వెళ్లినటువంటి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి పై ఎస్సై రవి కిరణ్ దురుసుగా మాట్లాడారని నిరసనగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు శుక్రవారం కోరుట్ల వేములవాడ రహదారిపై ధర్నా నిర్వహించారు. దీంతో రహదారి వెంబడి వాహనాలు నిలిచిపోవడంతో సిఐ సురేష్ బిజెపి నాయకులకు సముదాయించడంతో నాయకులు ధర్నా విరమించారు .భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి పాత్రికేయులతో మాట్లాడుతూ కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో అక్రమంగా ఆవులను తరలిస్తున్నరనే సమాచారంతో గోరక్ష కార్యకర్తలకు మద్దతుగా వెళ్ళామని ఈ విషయమై ఎస్ఐతో మాట్లాడడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లడంతో తమ పై ఎస్ఐ దురుసుగా మాట్లాడినట్టు మారుతి వివరించారు ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

### కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు హోటల్స్, టిఫిన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని రూ.12వేల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిరుపేదలకు గూడు డు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా



చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల దాహార్తి తీర్చడం అభినందనీయం

## మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వెల్లడి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రయాణికుల దాహార్తి తీర్చడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో ఐటిఐ మైదానంలో వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ లాంటి అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. పట్టణంలో మరికొన్ని చోట్ల కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఐటిఐ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి తమ అసోసియేషన్



ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, చైర్మన్ కోరిక మేరకు మరిన్ని చౌరస్తాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాకింగ్ ట్రాక్ తదితర వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావు, చైర్మన్ మల్లయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొలుగూరి కమల్, కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుంటి కుమార్, బోర్డు మెంబర్ అతీఫ్, ఈసి మెంబర్ వైద దశరథం, సభ్యులు సంపంగి నర్సింములు, వరాల రాజయ్య, గుర్రాల రాజు, చింద్రాల రాజయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రూరల్ తహసీల్దార్ హకీమ్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హకీమ్ శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎమ్మెల్యేకు ఒక మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి రెవెన్యూ శాఖ తరపున పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తహసీల్దార్‌కు సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన హకీమ్ ని ఆయన అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థుల సౌకర్యార్థం మీసేవ వాట్సాప్ ద్వారా ఉచితంగా హాల్ టికెట్లు

## జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యార్థుల సౌకర్యార్థం మీసేవ వాట్సాప్ ద్వారా ఉచితంగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్, మే 2026 నెలల్లో జరగనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు జి. శారద ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా జి. శారద మాట్లాడుతూ ఈ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 27 వరకు నిర్వహించబడతాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణఓపెన్‌స్కూల్.ఓఆర్జి నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయంగా మీసేవ వాట్సాప్ సర్వీస్ మొబైల్ నెంబర్ 8096958096 ద్వారా హాల్ టికెట్లను ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు.

# గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం

## సర్పంచ్ ఉప్పు లక్ష్మి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని మంచరామి గ్రామంలో అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు పోషకాహారం



అందజేశారు. అలాగే గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల కోసం అన్నప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించి వారికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమని సర్పంచ్ సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాటర్ కూలర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జనగణమన మిత్ర బృందం వారి ఆద్వర్యం లో స్వర్గీయ ఉటూరి గంగారాం సరోజన గారి జ్ఞాపకార్థం జగిత్యాల పాత బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వాటర్ కూలర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు.



మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఆర్టీసీ డిఎం కల్పన, నిత్య జనగణమన నిర్వాహకులు గంగాధర్, కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, క్యాదాసు నవీన్ ,నాయకులు బండారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి నానుడికి జిల్లా ఆసుపత్రి నిదర్శనం

## తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ వెల్లడి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

వైద్యో నారాయణో హరి నానుడికి జిల్లా ఆసుపత్రి నిదర్శనమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ తెలిపారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వైద్య విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ పేద రోగులకు ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని అభినందించారు. అన్ని విభాగాల్లో మేజర్ శస్త్రచికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రశంసించారు. ప్రతి రోజు 1000 కి పైగా ఓపి కేసులు, 200కి పైగా ఐపి కేసులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ లో జరిగే శస్త్రచికిత్సలను సైతం జిల్లా కేంద్రంలోనే విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు చేయకుండా జిల్లా ఆసుపత్రిలోని ఉచిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ యువత రాణించాలి

వేములవాడ, ప్రభాతవార్త:

చదువుతోపాటు క్రీడల్లోనూ యువత రాణించాలని బిఆర్ఎస్ నాయకులు



అన్నారు. వేములవాడలోని కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను రెండవ బైపాస్‌లో గల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రీడల పట్ల ఆకర్షితులై పోటీ పడాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పేరిట కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలను వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి లక్ష్మినరసింహ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.25వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలతోపాటు షీల్డ్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గూడూరు మధు, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, రేగుల రాజేశం, మామిండ్ల కనకయ్య, పబ్బ మహేష్, మిర్యాల సంతోష్, జంగిటి సంజీవ్, మంతెన సందీప్, లింగం రాకేష్ తదితరులున్నారు.

# రూ.10,016 పెళ్లి కానుక అందజేత

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ 2వ వార్డు శాత్రాజుపల్లిలో శుక్రవారం గడ్డం అంతగిరి రాజేశ్వరీ దంపతుల కుమార్తె అఖిల వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో వివాహ వేడుకల్లో 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి పాల్గొని నూతన దంపతులకు పెళ్లి కానుకగా రూ.10,016లను అందజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడిసె శంకర్, మెట్ట దేవానంద్, గుడిసె సదానందం, రేగుల రాజేశం, భూపేందర్ రెడ్డి, చల్ల చంద్రయ్య, గుడిసె నాగరాజు, గుడిసె దాసు, సుద్దాల బాలయ్య, మల్లారపు తిరుపతి, విక్కుర్తి సాయి, సందరగిరి ప్రకాష్, బావండ్ల శ్రీనివాస్, గుడిసె శంకర్, లింగంపల్లి అంజయ్య, గుండు రాజయ్య తదితరులున్నారు.



# సోలార్ విద్యుత్‌తో పర్యావరణ హితం

### -ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ దురిశెట్టి మనోహర్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

సోలార్ విద్యుత్ వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని,ప్రతీ ఒక్క విద్యుత్ వినియోగదారుడు ఇంటి పైకప్పు మీద సోలార్ ఫలకలు బిగించుకొని పర్యావరణానికి అనుకూలమైన హరిత ఇంధన ఉత్పత్తి చేయాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్కో మేనేజర్ దురిశెట్టి మనోహర్ అన్నారు.మెటుపల్లి పట్టణంలో శుక్రవారం సోలార్ విద్యుత్‌పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. సోలార్ పలకల ఏర్పాటు కు ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు.తద్వారా 1కిలో వాట్ కు 30 వేలు, 2కిలో వాట్లకు 60వేలు, 3కిలో వాట్లు అంతకు పైన రూ.78వేల సబ్సిడీ పొందవచ్చని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్తున్నాయని,ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఒక కోటి ఇండ్లపై సోలార్ ఫలకల బిగింపు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. పీఎం



సూర్యఘర్ ప్రచార రథం ద్వారా మెట్ పల్లి లో విద్యుత్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వినియోగదారులకు సోలార్ ఎనర్జీ పై విస్తృత అవగాహన కల్పించారు.ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు 2554 మంది లబ్ధిదారులు 8896 కిలోవాట్ల సోలార్ ఫలకలు బిగించుకు న్నందుకు గానూ రూ.17.43కోట్ల సబ్సిడీ వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ రవి,ఏఈలు అజయ్, స్రవంతి,లైన్ ఇన్స్పెక్టర్లు సురేష్,హరిప్రసాద్, రవీందర్,విద్యుత్ సిబ్బంది,వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు సిద్ధం చేయాలి

### -డిఆర్‌డిఓ రఘువరన్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని డిఆర్డిఓ రఘువరన్ క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి, భర్తీ పూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ రఘువరన్ శుక్రవారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం లో నిర్మాణంలో ఉన్న వివో బిల్డింగును, నర్సరీ పనులను పర్యవేక్షించారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ, క్షేత్ర సహాయకులచే సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు



పనిచేయాలని దానికి అనుగుణంగా పనులు నిర్వహణ చేపట్టాలని సూచించారు. కూలీలు పనిచేసే చోట వసతులను కల్పించాలని, నర్సరీ పనులు పూర్తిస్థాయిలో వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని కోరారు. ఎవరైతే లక్ష్యానికి అనుగుణంగా చేరువ కాని వారిపై క్షేత్ర సహాయకులపై సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. అనంతరం వార్డ్ మెంబర్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎపీఓ కొమురయ్య, ఏపీఎం శంకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

---

## రీసర్వే పనులు వేగవంతం చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వేరీ సర్వే సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాల్లో శుక్రవారం భూముల రీసర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్ లత, మెట్‌పెల్లి రెవెన్యు డివిజనల్ అదికారి నరసింహారావు, సర్వే, భూమి కొలతల అదికారి, ఈ గ్రామ సభకు హజరైయ్యారు. భూమి రీ సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా, సర్వే అండ్ బౌండరి యాక్ట్ 1923 గురించి సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి గ్రామ సభలో కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాల రైతులకు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్, సర్వే అండ్ భూమి కొలతల అధికారి, ఆర్ఐలు, సర్వేయర్లు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గసాగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రికి వినతి



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ శుక్రవారం వినతిపత్రం అందచేశారు.మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సర్పంచ్ పుల్ల సాయగౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేసి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు వలన చుట్టూ ప్రక్కల 11 గ్రామాల రైతులకు సౌకర్యం ఉంటుందని,కొనుగోలు ఏర్పాటుకై అధికారులు పరిశీలించాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు పుప్పాల గంగాధర్,అల్లూరి మహేందర్ రెడ్డి,నర్సా రెడ్డి,రాజారెడ్డి, నరసయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సమతుల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మానవుని జీవన విధానం లో యోగ భాగం కావాలి.భారతదేశ సనాతన వైద్యం హోమియోపతి.ప్రపంచంలో మొదటి కటరాక్ట్ చికిత్స చేసింది సుశ్రుతుడు..రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ మని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం ఆయుష్ డే కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ .అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతి ని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి సుజాత,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సునీల్,,డా.నరేష్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్,సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎ ఓ మెప్మ శ్రీనివాస్,నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు,నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త



## నిత్య పూజలకు అనుమతి కోరుతూ ఆర్డీఓను కలిసిన ఆలయ కమిటీ

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీసీ గణపతి హనుమాన్ మందిరం వద్ద అమలులో ఉన్న 144 సెక్షన్ మార్చి 30 తేదీతో ముగిసిన నేపథ్యంలో, ఆలయంలో నిత్య పూజా కార్యక్రమాలు పునఃప్రారంభానికి భక్తులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం మెట్ పల్లి ఆర్డిఓని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, 144 సెక్షన్ ముగిసినందున భక్తులకు ఆలయంలో సాధారణంగా జరిగే పూజలు, దర్శనాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గట్టడి విజయ్, నాంపల్లి గట్టయ్య, తోకల సత్యనారాయణ, కొండ్లేపు శీనన్న, వాగ్లే వంశీ, చిట్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హిందూ ధర్మ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కో ఆప్షన్ పదవికి నామినేషన్ దాఖలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో నాలుగు కో ఆప్షన్ పదవులకు ఇటీవల నోటిఫికేషన్ వెలువడగా మెట్పల్లి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన న్యాయవాది కొమిరెడ్డి శేషగిరి ప్రత్యేక మేధావి కోటాలో మున్సిపల్ మేనేజర్ కి తన యొక్క నామినేషన్ పత్రం శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి శేషగిరి మాట్లాడుతూ యువకుడిని , చదువుకున్న వాడిని చట్టాల పై అవగాహన ఉన్న వ్యక్తిగా మున్సిపల్ ప్రత్యేక మేధావి కోటా కింద నామినేషన్ వేశానని తెలిపారు. పార్టీల కు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్లను మద్దతు కోసం అభ్యర్థిస్తున్నానని, యువకుడిగా చదువుకున్న వ్యక్తిగా అందరినీ కలుపకుపోయి మున్సిపల్ అభివృద్ధి కోసం పని చేస్తానని పై అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తనకు అవకాశం కల్పించాలని కౌన్సిలర్లను కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆకుల ప్రవీణ్, రైతు నాయకుడు సుతారి భూమారెడ్డి పాల్గొన్నారు.

## గంజాయి సేవించే యువకులు తస్మాత్ జాగ్రత్త

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త :



గంజాయి సేవించే యువకులు గంజాయిని సేవించవద్దని ఎస్సై జి నవీన్ కుమార్ కోరారు. మండల కేంద్రానికి చెందిన పిట్ల సాయి అనే వ్యక్తిపై కేసు నమోదు కాగా అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి అతని పట్టుకోగా, అతను మద్యం మత్తులో ఉన్నట్లుగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో నూతన సాంకేతిక విధానంతో యూరిన్ టెస్ట్ చేయించగా, అతను గంజాయి సేవించినట్లుగా ఫలితాలు రాగా అతనిపై కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పడతగా అతని ప్రవర్తన మార్పు కొరకై డి అడిక్షన్ సెంటర్ కరీంనగర్ కు పంపించడం జరిగిందని ఎస్సై తెలిపారు.గంజాయి సేవిస్తే కఠిన చర్యలుఎస్సై నవీన్ కుమార్ ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి లేదా డ్రగ్స్ సేవించినట్టు అనుమానం వస్తే నూతన సాంకేతిక విధానంతో టెస్ట్ చేసి డి అడిక్షన్ సెంటర్కు తరలిస్తామని ఎస్సై హెచ్చరించారు. గంజాయి తీసుకున్న వ్యక్తుల ప్రవర్తన మారేటట్లు చేస్తామని ఎస్ఐ నవీన్ కుమార్ వివరించారు

## పెద్దూరు కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలను సందర్శించిన ఆమె, అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని, డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్.. రోజువారీ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోందా లేదా అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థినులతో పాటే కూర్చుని, వారితో కలిసి ఉదయం అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా భోజనం రుచి, నాణ్యత ఎలా ఉంటున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తమతో పాటే కూర్చుని అల్పాహారం చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.



అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఆమె.. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, చదువుతో పాటు ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణను, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన భోజనం అందించాలని, విధుల్లో సిబ్బంది ఎవరైనా నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఉపాధ్యాయులు, వార్డెన్‌ను హెచ్చరించారు

## ఉపాధి హామీ నిధులు ఎమ్మెల్యే సొత్తు కాదు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఉపాధిహామీ నిధులు ఎవరి జాగీరు కాదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు. మండల కేంద్రములో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులపై ఒత్తిడి చేసి సర్పంచ్ లను వివక్షకు గురి చేస్తున్నారన్నారు. ఉపాధిహామీ ద్వారా కేంద్రం నుంచి 60శాతం నిధులు కేటాయిస్తే, రాష్ట్ర సర్కారు నుంచి 40 శాతం మాత్రమే నిధులు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ పై ఒత్తిడి తెచ్చి ఇల్లంతకుంట మండలంలో 35 గ్రామపంచాయతీలకు గాను 24 పంచాయతీలకు మాత్రమే ఉపాధి హామీ నిధులు కేటాయించడం సిగ్గు చేటు అన్నారు. మిగతా గ్రామాల ప్రజలు ఓటు వేయలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే మిగతా11 గ్రామాలకు నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేయని 11 గ్రామాల ప్రజలతో స్థానిక కలెక్టర్ ను కలుస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలోజడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సర్పంచ్ మరిజె మోహన్ రావు, నాయకులు వికృతి లక్ష్మారెడ్డి, కముటం రాములు, రడం ప్రవీణ్, ఒగ్గు నర్సయ్య యాదవ్, సావనపల్లి అనీల్, ఎం.డి సాదుల్, ఆరే కొమురయ్య, తూటి పర్శరాం, శ్రీనివాస్ రెడ్డి, అల్వాల రాజేశం, పండుగ భాస్కర్, ర్యాగటి రమేష్, ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, సత్యం, గడ్డం తిరుపతి, దయ్యాల మహేష్, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తిరుపతి రావు, కూనబోయిన రఘు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ నిరక్ష్యంపై బిజెపి ధర్నా రాస్తారోకో

**ఎమ్మెల్యే, ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ బైఠాయింపు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మూడు జిల్లాలకు ప్రధాన రహదారైనా గంభీరావుపేట మండలం లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ జాప్యాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించారు. బ్రిడ్జి నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ప్రభుత్వ వైఖరి నిరక్ష ్యంగా కనిపిస్తుందని ఆరోపించారు. సంవత్సరాల తరబడిగా పనులు ఆలస్యం కావడం ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాల



సమయంలో ఎగువ మానేరు ఉప్పొంగి లింగన్నపేట మీదుగా ప్రవహించడంతో ప్రాంత ప్రజలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రామారావు ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమయ్యాడని మండిపడ్డారు. వేగవంతంగా బ్రిడ్జి పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాసిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మోహన్, నర్సింలు, రాజు, సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ, శ్రీనివాస్, దేవేందర్ గౌడ్, దేవేందర్ యాదవ్ లతో పాటు పాల్గొన్నారు

## తాగునీటికై రోడ్డెక్కిన కాలనీవాసులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ కాలనీవాసులు రోడెక్కారు. వారం రోజులుగా తాగునీరు రావడం లేదని పంచాయతీ నిరక్ష ్యంని నిరసిస్తూ జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలలో ప్రాంత ఎమ్మెల్యే మంత్రి కేటీఆర్ దోసల గూడెం కాలనీకి చుక్క నీరు ఇవ్వలేదని ఆరోపించారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మాలలను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన మొదలు నుండి పాలకవర్గ సభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. నీళ్లు ఉన్న వద్దా బోర్లు వేయడం, లేని ఏరియాలో బోర్లు



వేయకుండా ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తక్షణం కల్పించుకొని కాలనీలో నీటి సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్, పిట్ల రఘు, ప్రవీణ్ కుమార్, నాయకులు టేకుమల్ల చక్రధర్, జీడి వంశీ, బంటు కిషన్, జీడి అనంత రాములు తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

## కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ డ్రా తీసిన కొండూరి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కెసిఆర్ కప్2026 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ వార్డుల వారి క్రికెట్ జట్లను మాజీ నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ శుక్రవారం డ్రా తీసి ఈ టోర్నమెంట్ను నిర్వహణ ప్రణాళికను ప్రకటించి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువత ఆన్లైన్ గేమింగ్ బెట్టింగ్ ఇతర వ్యసనాల పట్ల ప్రభావితం కాకుండా వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ కేసీఆర్ క ప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ లో యువత క్రీడారంగంలో కూడా తమ ప్రతిభను చూపిస్తూ ముందుకు వెళ్లాలని ఆ రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త

## విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయురాలి పై కేసు నమోదు

**.పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈవో.**



**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..**

విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టిన ఘటన పై జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి సీరియస్ అయ్యారు. బాధిత విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు డీఈవో నేరుగా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విచారణ చేపట్టారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్ లో ఉన్న విజ్ఞాన విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని సోఫియా హోంవర్క్ సరిగా చేయలేదు అనే చిన్న కారణంతో ఉపాధ్యాయురాలు విద్యార్థిని వీపు పై వాతలు వచ్చేలా విచక్షణారహితంగా దాడికి పాల్పడింది. ఇంటికి వెళ్లిన విద్యార్థి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం బయటకు వచ్చింది. ఈ సంఘటన పై ఫిర్యాదు అందుకున్న డీఈవో పాఠశాలను సందర్శించారు. బాధిత విద్యార్థిని, తోటి విద్యార్థులను, ఉపాధ్యాయులను విచారించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థిని ఉపాధ్యాయురాలు కొట్టింది వాస్తవమే అని తేలిందన్నారు. విద్యార్థి పై దాడి చేసిన ఉపాధ్యాయురాలు పై కేసు నమోదు చేసి వెంటనే విధుల నుండి తొలగించడం జరుగుతుందన్నారు. పిల్లలను శారీరకంగా దండించడం నేరం, ఉపాధ్యాయులు సంయమనం పాటించాలి అని స్పష్టం చేశారు. ఇక నుండి ఏ పాఠశాలలోనైనా పిల్లలపై దాడులు జరిగితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. డీఈఓ వెంట ఎంఈఓ రాజు, ఉపాధ్యాయులు తదితరులున్నారు

## చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



### సన్నబియ్యం పంపిణీ పరిశీలన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు . ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడి ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్లారు . పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు . ఈ పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు





ప్రమాద ప్రదేశాలను గుర్తించాలి ఆ ప్రాంతాలలో జాగ్రత్తలు ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వారం రోజుల రోడ్డు భద్రత " ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ " .. డీఆర్ఎస్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారం రోజుల పాటు " ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ " ( సురక్షితంగా సజీవంగా గమ్యాన్ని చేరాలి " అనే నినాదం తో రోజుకు ఒక తీరు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కోరారు. ..బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరమ్మత్తులు, రంబుల్ స్ట్రిప్స్, సీసీ కెమెరాలు, అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యం జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డీఆర్ఎస్సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు .శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్బి అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు.బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. జగిత్యాల-పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాయపట్నం-కోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లి-రంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు.వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్‌తో పూడ్చాలని ఆదేశించారు.ఎన్‌హెచ్63, ఎన్‌హెచ్563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్‌హెచ్63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌హెచ్563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగు చర్యలు తీసుకున్న ప్రదేశాలను డీఎస్పీ ఆధ్వర్యంలో జట్టుగా సందర్శించి మాత్రమే వచ్చే సమావేశానికి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు. కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వైజంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూమైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఈ నెల 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 19న ఆదివారం జరగనుంది.ఈ మేరకు జగిత్యాల జిల్లా కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి. సరిత దేవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు,7 నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి తెలంగాణఎంఎస్. సి జి జి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నాగిరెడ్డిపేట,గోపాల్‌పేటలోని మోడల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పరీక్షకు హాజరు కావాలన్నారు.100 మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉండే ఈ పరీక్షకు సమాధానాలను ఓ ఎంఆర్ షీట్లపై గుర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులు తమతో పాటు హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్,బాల్ పెన్నులు,వాటర్ బాటిల్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని, ఇతర వస్తువులకు అనుమతి లేదని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

**-జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవార్చుకోవాలి**

**-ఆరోగ్య సంరక్షణకు యోగ ఎంతో అవసరం**

**-జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యమని జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఉదయం యోగా భవన్‌లో యోగా ప్రదర్శన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అనంతరం మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ , డిఎంహెచ్ఓ సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో హోమియోపతి, ఆయుర్వేదం, ఇతర ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఔషధాలు అందించడం జరుగుతుంది .ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా అలవార్చుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత, వివిధ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలతో పాటు ఆరోగ్యం.. బీర్పూర్ పాఠశాలలో సేంద్రియ విప్లవం!

**-విద్యార్థులే శాస్త్రవేత్తలుగా..**

**మొక్కల ఎదుగుదలపై క్షేత్ర స్థాయి పరిశీలన**

**-ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ప్రత్యేక కృషి**

బీర్‌పూర్ ప్రభాతవార్త:








నేటి ఆధునిక కాలంలో చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకోవాలని నిరూపిస్తోంది పీ.ఎం. శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల. ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ దూరదృష్టి, ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ఆవరణలో వెలసిన 'కిచెన్ గార్డెన్' నేడు విద్యార్థుల పాలిట అక్షయపాత్రగా మారింది.

### స్వచ్ఛమైన ఆహారం.. ఆరోగ్యవంతమైన బాల్యం:

గురువారం పాఠశాల తోటలో పండిన వంకాయలు, టమాటాలు, బెండకాయలు, మిర్చి, కొత్తిమీర, మెంతి మరియు క్యారెట్లను కోసి మధ్యాహ్న భోజనానికి అందజేశారు. రసాయనిక ఎరువులు లేకుండా కేవలం సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఈ కూరగాయలను అందించడం ద్వారా విద్యార్థులకు విషరహితమైన, బలవర్ధకమైన పోషకాహారం అందుతోంది.

### ప్రత్యక్ష బోధనతో పెరిగిన నైపుణ్యం:

ఈ కిచెన్ గార్డెన్ కేవలం ఆహారాన్ని అందించడమే కాకుండా ఒక అద్భుతమైన క్షేత్ర పర్యటన (ఫీల్డ్ ట్రిప్)వేదికగా మారింది. ఈవీఎస్ ఈ.వి.ఎస్) పాఠ్యాంశాల్లోని పౌష్టికాహారం, ఆరోగ్యం, పచ్చదనంపరిశుభ్రత వంటి అంశాలను విద్యార్థులు ఇక్కడ ప్రత్యక్షంగా చూసి నేర్చుకుంటున్నారు. మొక్కల వేర్లు, కాండం, పత్రాలను పరిశీలిస్తూ, క్యారెట్, క్యాబేజీ, కాలిఫ్లవర్ వంటి విభిన్న రకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటున్నారు. ఈ వినూత్న బోధన వల్ల విద్యార్థుల్లో పరిశీలన నైపుణ్యం మరియు జ్ఞాపకశక్తి పెరుగుతోందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి సిరూప నాగభూషణం మాట్లాడుతూ, పాఠశాలను ఒక మోడల్‌గా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ని ప్రత్యేకంగా అభినందించారు. బీర్పూర్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత పాఠశాల నిర్వహణను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, కె. లలిత, జి. మోనిక మరియు వంట ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ల అనుమతికి నిబంధనలు పాటించాల్సిందే

### కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ప్రభుత్వం నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి,లే అవుట్లకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, టౌన్ ప్లానింగ్, ల్యాండ్స్ అండ్ సర్వే, నీటిపారుదల శాఖ తదితర శాఖల అధికారులతో లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ లేఅవుట్ కమిటీ చైర్ పర్సన్ గా హాజరై మాట్లాడారు.జిల్లాలో లే అవుట్ అనుమతి కోసం వచ్చిన దరఖాస్తులను 21 రోజుల్లోగా పరిష్కరించాలన్నారు.సైట్ వైస్ విజిట్ చేస్తూలేఅవుట్ స్థలంలో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారా, లైటింగ్, అప్రోచ్ రోడ్డు, వాటర్ సప్లై తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని లేఅవుట్ కమిటీ సభ్యులకు సూచించారు. జీవో నెంబర్ 105పై దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించాలన్నారు. అవసరమైతే సంయుక్త సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పలు లేఅవుట్ల గురించి చర్చించారు. రెండు రకాల లేఅవుట్లు (డ్రాఫ్ట్ లేఅవుట్, ఫైనల్ లేఅవుట్) ఉంటాయని.. డ్రాఫ్ట్ లేఅవుట్ కు.. ఫైనల్ లే అవుట్ కు రెండేళ్ల వ్యవధి ఉంటుందని,డ్రాఫ్ట్ లేఅవుట్ లో పొందుపరిచిన (అప్రూవ్ చేసిన) సౌకర్యాలు.. ఫైనల్ లే అవుట్ లో కల్పించకుంటే డెవలపర్ (దరఖాస్తుదారు) పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పది ఎకరాల లే అవుట్ కు కలెక్టరే అనుమతులు మంజూరు చేస్తారని. .అంతకు మించి పెరిగితే టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ హైదరాబాద్ వారు అనుమతులు జారీ చేస్తారని అధికారులు వివరించారు.అంతకుముందు లేఅవుట్ నిబంధనలు,దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,డీటీసీవో ఆంజనేయులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### ఎలాంటి తప్పులుజరగకుండా చేపట్టాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్, విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ఆర్డీవోలు తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు ప్రక్రియ నిర్వహించాలని ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.150 నుంచి 200 ఇండ్ల వరకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని 800 ఇండ్లకు ఒక బ్లాక్ గా విభజించాలన్నారు. ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో ఎన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు తగిన శిక్షణ అందించాలన్నారు. పూర్తిస్థాయిలో వారిని సంసిద్ధులను చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు సాగుతుందన్నారు.. ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక దృష్టితో ఈ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఈ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఇన్చార్జి సిపిఓ రామ్ దత్తారెడ్డి, డిపిఓ జగదీశ్వర్ తో పాటు తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.





## అక్రమాలకు పాల్పడితే ఎఫ్ఏల పై చర్యలు

### ఫీల్డ్ అసిస్టెంట్ పై జీపీలో విచారణ.. ఎంపీడీవో వరలక్ష్మి..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మానకొండూరు ఎంపీడీవో వివి వరలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వీర్ల వెంకటేష్ అక్రమాలపై గ్రామానికి చెందిన జంగం ఆంజనేయులు యువ కుడు ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేపట్టిన విషయం తెలిసిందే. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మానకొండూర్ ఎంపీడీవో వివి వరలక్ష్మి లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టగా ఫిర్యాదు చేపట్టిన బాధితుడుతో పాటుమరో గ్రామానికి చెందిన ముగ్గురు వద్దనుండి ఉపాధి హామీ పనులు కల్పిస్తామని డబ్బులు తీసుకు న్నాడని అధికారి ఎదుట ముగ్గురు రాతపూర్వకంగా ఫిర్యాదు చేపట్టారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై గతంలో నుండి ఆరోపణలు ఎన్ని ఉన్నా అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిం చారు. విచారణ అనంతరం నివేదికను జిల్లా అధికారులకు అందజేయ నున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం గ్రామ ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ కు అధికారి సూచించారు. చేసిన తప్పును ఒప్పుకుంటున్నానని, మరోసారి తప్పు చేయనని తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసినట్లు సమాచారం. ఫీల్డ్ అసిస్టెంట్ పై మండల జిల్లా అధికారులు విచారణ అనంతరం చర్యలు తీసుకునేనా.. లేక తూ..తూ మంత్రంగా విచారణను ముగించేనా..? వేచి చూడాల్సిందే అని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చావనలాల్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యానంద్. వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరిని కలిసిన విద్యార్థులు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో ఇటీవల చోటుచేసుకుంటున్న వివాదాలపై యూనివర్సిటీ విద్యార్థులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్టు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఓ అధ్యాపకుడినితిరిగి విధుల్లోకి తీసుకోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ అంశాన్ని యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విద్యార్థులు పేర్కొన్నారు.ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,విద్యార్థి కరికే మహేష్‌పై అర్బన్ నక్సలైట్ ముద్ర వేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాతో మాట్లాడి ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆ ప్రకటనలో యూనివర్సిటీ విద్యార్థులు,జెఏసి నాయకులు పేర్కొన్నారు.






## అల్ఫోర్స్ లో ఘనంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మని

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల సమగ్రంగా అవగాహన కల్పించాలని, విశ్లేషణాత్మకంగా బోధించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహించినటువంటి



"గ్రాడ్యుయేషన్ సెర్మని" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడానికి చదువును ఆనందంగా మార్చడానికి విద్యార్థులకు చిన్ననాటి నుండే సృజనాత్మకతతో పాటు విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విషయ పరిజ్ఞానం తెలుసుకోవడానికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడా నికి,చదువును ఆనందంగా మార్చడానికి పిల్లల అభ్యాసాన్ని అభివృద్ధిని గుర్తించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. ఆ ప్రణాళిక ద్వారా విద్యార్థులకు వివిధ విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి చాలా గొప్పగా ఈ వేడుకను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సర్టిఫికెట్ల ప్రధానం,నృత్య ప్రదర్శనలు,తదితర సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పోషణ్ పక్షోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

పోషణ్ పక్షోత్సవాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో పోషణ్ పక్షం కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. చిన్నా రులను ఫిజికల్ ఆక్టివిటీలో పార్టిసిపేట్ చేయించాలన్నారు. చిన్నారులకు హెల్త్ ఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్ సమయానికి అందించాలన్నారు.వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభమైన పోషణ్ పక్షం కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి,డిఐఓ సాజిదా, సిడిపివోలు, డిఆర్డిఏ, మెప్మా,విద్య, హెల్త్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# కాలరాత్రుల్లో ఖాఖీల పెట్రోలింగ్ ముమ్మరం..
# అనుమానితులపై డేఘా కన్ను..

**పట్టణంలో దడ పుట్టిస్తున్న తనిఖీలు..**

**ప్రజల సహకారంతో.. శాంతిభద్రతలను కాపాడుతాం.. సిఐ రామకృష్ణ**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు హుజురాబాద్ ప్రాంతంలో ఇటీవల అక్కడక్కడ దొంగతనాలు జరగడంతో ఒక్కసారిగా అలర్ట్ అయిన జమ్మికుంట పోలీసులు పగలు, రేయి అనకుండా కాలరాత్రుల్లో ఖాఖీల పెట్రోలింగ్ ముమ్మరం కావడంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులతో పాటు మండలంలోని 20 గ్రామాలు, 12 అమ్లేట్‌లలో పోలీసులు గత 15రోజులుగా అనుమానితులపై డేఘా కన్ను వేసి అర్ధరాత్రిలు తనిఖీలు చేస్తూ ఇటు పట్టణంలో, అటు గ్రామాలలో ప్రజల సహకారంతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, నాగరాజు పోలీస్ సిబ్బంది సహకారంతో గ్రామాలు, పట్టణంలోని వార్డులను విధి నిర్వాహణ అనుకూలత కోసం ఒక్కొక్కరికి రెండు వార్డుల చొప్పున, రెండు గ్రామాల చొప్పున బాధ్యతలు అప్పగించి కలిసికట్టుగా అపరచిత వ్యక్తులను గుర్తించడం, దొంగతనాలు జరగకుండా అరికట్టడం కోసం జమ్మికుంట ఖాఖీలు కాలరాత్రుల్లో కొరడ జులిపిస్తున్నారు. జమ్మికుంట పట్టణం వ్యాపార కేంద్రం కావడంతో రైల్వే స్టేషన్, అర్టిసీ బస్టాండ్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఎఫ్‌సిఐ గోదాంలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, స్వామి వివేకానంద స్టాచ్‌తో పాటు సినిమా హాళ్లు, కొండూరి కాంప్లెక్స్, వ్యాపార, వాణిజ్య సముదాయాలు హౌసింగ్‌బోర్డు, అంబేద్కర్ కాలనీ, దుర్గా కాలనీ, ఎంప్లాయిస్‌కాలనీ, గణేష్‌నగర్, కొత్తపల్లి హనుమాన్ ఎక్స్‌రోడ్, ధర్మారం, రామన్నపల్లి, కృష్ణాకాలనీ, ప్రధాన కూడళ్లలో పట్టణ పోలీసులు గట్టి నిఘా ఏర్పాట్లు చేసారు. అందులో భాగంగానే గురువారం రాత్రి జమ్మికుంట రైల్వే స్టేషన్, అర్టిసీ బస్టాండ్‌లో అనుమానస్పదంగా కనిపించిన వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించి వదిలిపెట్టారు. జమ్మికుంట, హుజురాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో మోటర్ సైకిళ్లపై ప్రయాణిస్తున్న వారిని ఆపి, తనిఖీ చేసారు. అర్ధరాత్రివేళ ప్రయాణించవల్సిన అవశ్యకతపై సిఐ రామకృష్ణగౌడ్ పలు విధాలుగా ప్రశ్నించి వదిలివేసారు.

**అక్రమ రవాణాలపై డేఘా కన్ను..**

ఖాజీపేట-బాలార్షా సెక్షన్‌ల మధ్య అతిపెద్ద రైల్వే స్టేషన్ జమ్మికుంట కావడంతో నిత్యం అప్ ఆండ్ డౌన్‌లో పలు ప్యాసింజర్ రైళ్లతో పాటు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు జమ్మికుంట స్టేషన్‌లో ఆగుతూంటాయి. ఇక్కడి నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు ఈ ప్రాంతానికి చెందిన స్థానికుల, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారా..? వారు తీసుకువెళ్తున్న, వేరే ప్రాంతాల నుండి తీసుకువస్తున్న బ్యాగులు, సూట్‌కేసులు, సంచులను, ఇతరత్ర ప్యాకేజీలను జమ్మికుంట పోలీసులు గత కొద్ది రోజులుగా తీవ్రంగా తనిఖీ చేస్తున్నారు. వేరే సుదూర ప్రాంతాల నుండి ఈ ప్రాంతానికి గంజాయి, నిషేది గుట్కా, ఇతర మత్తు ్రపదార్థాలు రవాణ జరగకుండా పోలీసులు తీవ్రస్థాయిలో కట్టడి చేస్తున్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి అడ్రస్, అధార్‌కార్డులను నోట్ చేసుకుంటున్నారు. కొత్త వ్యక్తులను ఎవరిని పోలీసులు వదిలిపెట్టడం లేదు. మండలంలోని రెండు,మూడు ప్రాంతాల నుండి అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ట్రాక్టర్లు, టిప్పర్‌లు చాలా మేరకు కనుమరుగైపోయాయి.

**సైబర్ క్రైంపై పోలీసులు విస్తృత ప్రచారం..**

ఇటీవల సమాజంలో రోజు రోజుకు సైబర్ క్రైం అనేక రూపాలలో విద్యావంతులను, ప్రతిభవంతులను క్షణకాలంలో మోసం చేస్తున్నారు. దీనితో అనేక మంది సైబర్ మోసాలకు గురవుతూ పలు విధానాల నష్టాలకు గురికావడంతో జమ్మికుంట పోలీసులు విస్తృతంగా జమ్మికుంట పట్టణంతో పాటు గ్రామాలలో డ్రగ్స్‌పై పోరాడుదాం.. రేపటి సమాజం నిర్మిద్దాం అంటూ ఒక్క క్లిక్ మీ జీవితాన్ని నష్టపరుస్తుంది.. బెట్టింగ్‌లతో మీ భవిష్యత్తుకు బ్రేక్.. మంచి ఆలోచనలతో ఆచితూచి పెట్టుబడి పెట్టండి అత్యాశకు గురికాకండి.. అపరిచితుల నుండి ఫ్రెండ్ రిక్వేస్ట్ వచ్చిందా..? జాగ్రత్త.. డ్రగ్స్ మత్తు పదార్థాలు మీ జీవితాలకు ఎండ్ కార్డు.. బాల్యాన్ని మనమందరం మధుర జ్ఞాపకంగా మిగుల్చుదాం.. రైతులు విత్తనాల కొనుగోలు జాగ్రత్తగా ఉండాలి.. చిన్న నిర్లక్ష్యం ఖరీదు.. ఒక ప్రాణం తీస్తుంది.. మీ పిల్లలకు సోషల్ మీడియాపై అక్టివిటీ గమనించండి.. సోషల్ మీడియా స్నేహితులతో మరింత భద్రం.. అంటూ పోలీసులు విస్తృత ప్రచారంకు శ్రీకారం చుట్టారు.

**ఊరికెళ్తే.. జర ఇళ్లు భద్రం.. పోలీసు విజ్ఞప్తి..**

జమ్మికుంట పట్టణంతో పాటు గ్రామాలలో ప్రజలు తీర్థయాత్రలకు వెళ్లిన, ఇతర ఊర్లకు వెళ్లిన ఇండ్లలో విలువ గల బంగారు, వెండి వస్తువులు, అభరణాలు పెద్ద మొత్తంలో నగదు ఇండ్లలో భద్రపర్చకుండా బ్యాంకులలో మీకు భద్రత గల ప్రాంతాలలో దాచి ఉంచుకోవాలని పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఊర్లకు వెళ్తే పక్కింటి వారితో సహా, ఆ ప్రాంత పోలీస్ అధికారికి సమాచారం ఇచ్చి వెళితే మేము దృష్టి సారిస్తామని ప్రజలు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, దొంగతనాలు జరగకుండా పోలీసులకు సహకరించాలని సిఐ రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. యువత బంగారు భవిష్యత్తును కాపాడుకోవడానికి మధ్యం, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తు లక్ష్యాలపై మంచి సమగ్ర ఆలోచనలు కలిగి ఉండాలని, తల్లిదండ్రుల సూచనలు, పెద్దల సలహాలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. తల్లిదండ్రులు పిల్లలకు మోటర్ సైకిళ్లను ఇవ్వకూడదని, వారి ప్రాణాలను కాపాడవల్సిన బాధ్యత మీ చేతుల్లో ఉందని సిఐ రామకృష్ణ గౌడ్ కోరారు. పట్టణంతో పాటు మండలంలో విస్తృత పెట్రోలింగ్ తనిఖీల వల్ల అపరిచితులు బెంబెలెత్తిపోతున్నారు. మండలంలో అన్ని వర్గాల ప్రజల సహకారంతో శాంతిభద్రతలు కాపాడుతామని సిఐ రామకృష్ణ గౌడ్ అన్నారు.







## వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభత్యవార్త :*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని 6,7వ వార్డలను స్థానిక



కౌన్సిలర్స్ శ్రీపతి నరేష్, ఫిరోజ్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) వార్డులోనీ పలు సమస్యలను గుర్తించి, వార్డులను సందర్శించారు. స్థానిక కౌన్సిలర్స్, చైర్మన్ ను వార్డులోనీ సమస్యల ఉన్న ప్రాంతాలను పరిశీలించి, మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో చేస్తున్నటువంటి పనులను పరిశిలించారు. జమ్మికుంట పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా అందుబాటులో ఉంటామని చైర్మెన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు పరీక్ష

*ఇల్లందుకుంట, ప్రభాతవార్త :*

స్థానిక ఇల్లందకుంట( జమ్మికుంట) మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్ లో 2026 27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఏప్రిల్ 19 ఆదివారం మోడల్ స్కూల్ లో ప్రవేశ పరీక్ష ఉంటుందని శుక్రవారం ప్రిన్సిపాల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి లో ప్రవేశాలకు ఏప్రిల్ 19 న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడు నుండి పదో తరగతి లో మిగిలిన సీట్లకు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో 100 మార్కులకు పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రవేశాలకై దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 10 నుండి telanganams.cgg.gov. వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని, పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి ఒక గంట ముందే పరీక్ష సెంటర్ కు చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## సంఘ సభ్యులకు స్కూల్ యూనిఫాం

## కుట్టడంలో శిక్షణ.....

### మెప్మా పిడి స్వరూపరాణి..

*.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

రాష్ట్ర ప్రభుత్వం, మిషన్ డైరెక్టర్ ఆఫ్ మెప్మా ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫాం కుట్టడంలో నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి స్వరూపరాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష ్యం అని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలని సూచించారు.మహిళలు ఇప్పటికే ఇంటి వద్ద టైలరింగ్ పనులు చేస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వారికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో 41 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొంటున్నారని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని వివరించారు. శిక్షణ పొందుతున్న సభ్యులకు మధ్యాహ్న భోజనంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, ఇంచార్జ్ జ్యోతి, స్వరూప, మంజుల పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతోత్సవ

## ప్రచార రథం ప్రారంభం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ జయంతోత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రచార వాహనాన్ని శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఖాలిక్ హుస్సేన్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటి చైర్మన్ ఆడెపు సురేందర్, బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవ కమిటి చైర్మన్ మట్టెడ ప్రకాష్, పూలే జయంతోత్సవ కమిటి చైర్మన్ రఘు చారి, అంబేద్కర్ జయంతోత్సవ కమిటి మాజీ అధ్యక్షులు చౌడమల్ల సారయ్య, ఆలేటి రవీందర్, తునికి సమ్మయ్య, తునికి వసంత్, మారేపల్లి శ్రీనివాస్, వేల్పుల రత్నం, ప్రధాన కార్యదర్శి యేముల పుష్పలత, బత్తుల



రాజలింగం, దేవునూరి రవీందర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, మేకల రవీందర్, చందుపట్ల జనార్ధన్, ఎర్ర రాజు, తాళ్లపల్లి రమేష్, సందెల వెంకన్న, రామ్ సారయ్య, మొలుగూరి మొగిలయ్య, మేకల మల్లేష్ పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం

## ఆరబోయకుండా..

## .రైతులకు కౌన్సిలింగ్.

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలమీలోని జమ్మి కుంట నుండి వీణవంక వెళ్ళే ప్రధాన రహదారి మధ్య గ్రామాలైన నర్సింగాపూర్,గ్రామాల రైతులు ధాన్యాన్ని ఆరబో శారు. శుక్రవారం జమ్మికుంట రూరల్ సీఐ కె లక్ష్మీ ్మ నారాయణ ఆదేశాల ప్రకారం వీణవంక పోలీసులు రోడ్లపై ధాన్యం ఆరబోస్తే జరిగే ప్రమాదాలపై రైతులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఒక వేళ ధాన్యాన్ని తొలగించకపోతే నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.

# పల్లెలకు అక్షరమాలలు..!

ఉల్లాసంగా ఉల్లాస్ పథకం

మహిళలకు అక్షర జ్యోతులు

అక్షరాస్యులుగా చేసేందుకు సంఘాల్లో చదువులు

కేంద్ర, రాష్ట్రాల ప్రత్యేక కార్యక్రమం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



పల్లెల్లో అక్షర కాంతులు వెలుగుతున్నాయి. నిరక్షరాస్యుల మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దెందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బృహత్తర కార్యక్రమం చేపట్టింది. సులభ పద్ధతిలో కనీసం చదడం, రాయడం, అంకెలను గుర్తించడం, లెక్కలను నేర్పిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని గ్రామీణ పేదల నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పొదుపు సంఘాల్లోని మహిళల్లో నిరక్షరాస్యులను గుర్తించారు. ఈ మేరకు న్యూ ఇండియా లిటరసి (ఎన్ఐఎల్పీ) ఉల్లాస్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని అమ్మకు అక్షరమాల పేరుతో నిర్వహిస్తున్నారు. సంఘాల వారిగా గుర్తించిన స్వయం సహాయక సంఘాల నిరక్షరాస్యులైన మహిళల పూర్తి వివరాలను ఉల్లాస్ యాప్లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. కోనరావుపేట మండలం మండలంలో 28 గ్రామాల్లో 1025 గ్రూపులు ఉండగా, అందులో 1404 మంది చదువు నేర్పించగా, అందులో 961 మంది ఆదివారం ఉదయం 8గంటల నుంచి సాయం త్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ అక్షరాస్యత కార్యక్రమం 2027 వరకు కొన సాగుతుంది. ఈలోగా గ్రామాల్లోని సంఘ సభ్యులుగా ఉన్నవారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మహిళా సంఘ సభ్యులు విద్యావంతులైతే సంఘాల్లో జరిగే అవినీతికి అడ్డుకట్ట వెయవచ్చని భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సంఘ సభ్యులు అక్షరాస్యులు అయితే సంఘాలు బలోపేతంతో పాటు, అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు దోహదపడుతుందని ఉద్దేశంతో ఈ లక్ష్యాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది.

### బోధన పద్ధతి ఇలా

గ్రామాల్లో ఒక్కో గ్రామైక్య సంఘంలోని ఒక్కో వీవోఏకు 60 మంది చొప్పున నిరక్షరాస్యులను కేటా యించారు. వారిని అక్షరాస్యులను చేసే బాధ్యతను వీవోఏలకు అప్పగించారు. ఆయా సంఘాల్లోని సభ్యుల్లో చదువుకొని, అక్షరాస్యులైన వారు వలంటీర్లుగా ఉంటారు. ఒక్కో వలంటీర్ కు 10 మంది చొప్పున నిరక్షరాస్యులను కేటాయించారు. వారికి సులభ పద్ధతిలో అక్షరాలు నేర్పి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యతగా అప్పగించారు. నిరక్షరాస్యులు సులభంగా పదాలు నేర్చుకునేందుకు ఉల్లాస్ వయోజన విద్య ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు. ఇంటింటా చదువు ఊరంతా వెలుగు అనే విధానాన్ని తీసుకోవచ్చారు.స్వయం సహాయకా మహిళ సంఘాల సభ్యులు విద్యావంతులైతే సంఘాలు మరింత పటిష్టంగా పనిచేయడం, నిధుల దుర్విని యోగానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

### బోధన సిబ్బందికి శిక్షణ

మహిళలకు చదువు నేర్పించడానికి వలంటీర్లు, వీవోఏలు, వీవోలు, అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సీసీ లు, ఏపీఎంలకు కొన్ని రోజులు మండలంలో క్షణ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ వయోజన విద్య, డీ ఆర్డీవో విభాగాలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సం యుక్తంగా నిర్వహించాయి. జిల్లాలో శిక్షణ పొందిన వారు మండలంలో శిక్షణ ఇచ్చారు. అదే విధంగా గ్రామాల్లో కూడా ఆయా సంఘాల మహిళలకు శిక్షణ అందించారు.

### ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు
### పరకాల రాజేశంగౌడ్, ఏపీఎం



కోనరావుపేట గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు విద్యను నేర్చుకునేందుకు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మహిళా సంఘాల్లో 100 శాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేస్తున్నాం. 1404 మందికి చదువు నేర్పించగా, అందులో 961 మంది పరీక్షలు రాశారు. గత నెల 29న ఉదయం 8గంటల నుంచి సా యంత్రం 5గంటల వరకు ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో పరీక్షలు నిర్వ హించాం. మిగతా వారిని అక్షరాస్యులుగా చేసేందుకు పని చేస్తాం.

## ఉల్లాస్ మే .. ఉత్సాహమే..

స్వశక్తి మహిళలను చదువు చెప్పేందుకు ఉల్లాస్ కార్యక్రమం

రాత్రిబడికి వెళుతున్న మహిళలు వలంటీర్లుగా

డిగ్రీ చదివిన మహిళలు

**ప్రభాతవార్త కోనరావుపేట:** స్వశక్తి సంఘాల మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేం దుకు ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న రాత్రి బడి లో మహిళలు ఉత్సాహం గా చదువుకుంటున్నారు. 15 సంవత్సరాలపై వయస్సు ఉన్న నిరక్షరాస్యులకు చదవడం.. రాయడం నేర్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం వచ్చే ఏడాది వరకు అమలులో ఉంటుంది. సంఘాల్లోని మహిళలు ఒక్కరో ఇద్దరిపైనో ఆధారపడకుండా లావాదేవీలను పుస్తకాల్లో రాయడం వంటివి చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమంద్వారా రాత్రి బడిని నిర్వహిస్తోంది. కోనరావుపేట మండలంలోని28 గ్రామాల్లో 1404మంది మహిళలు చదవడం, రాయడం



రాని వారు ఉన్నట్లు గుర్తించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థతోపాటు వయోజన విద్యా, సంస్థ మహిళలకు చదువు చెప్పాలని నిర్ణయిం చారు. ఇందులో భాగంగా వీవోఏలు, డిగ్రీ పూర్తి చేసిన మహిళలు వలంటీర్లుగా గ్రామాల్లో రాత్రి సమయంలో గంటపాటు మహిళలకు చదువు చెబుతున్నారు. కో నరావుపేట మండలంలో మొదటి విడతలో వేయి మందికి చదువు చెప్పగా 961 మంది పరీక్షలు రాశారు. రెండో విడతలో443 మందికి చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు.

## చందుర్తిలో ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ పండుగ ( జాతర) శుక్రవారం ఘనంగా నిర్వహించారు, పెద్దమ్మ జాతరను పురస్కరించుకొని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పెద్దమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ పాడిపంటలు పండాలన్నారు, సాయంత్రం మహిళలు



పెద్దమ్మకు బోనాలను సమర్పించారు, డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు, ముదిరాజులు ఇంటికొక బోనాన్ని పెద్దమ్మ తల్లికి సమర్పించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది, పెద్దమ్మ బోనాల పండుగ, జాతర కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సిరుకొండ శ్రీనివాస్, సర్పంచి పులి సత్యం నాయకులు మోతే రాములు, మోతే బాబు,పిట్టల బాబు, ఎడ్ల శ్రీను, మట్కాం మల్లేశం, ప్రభాకర్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న సినీ నటుడు సాయి ధర్మతేజ్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయం అయిన శ్రీ భీమేశ్వర స్వామివారిని సినీ నటుడు సాయి ధర్మ తేజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు తీర ప్రసాదాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. దర్శనం అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త



## కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా మైదానం పరిశీలన

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ జరుగనుండగా అట్టి క్రీడా మైదానాన్నిసెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు కేసీఆర్ కప్ఖి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేవలం రాజకీయాలే కాకుండా, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈటోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి ఎంపీటీసీ పరిధి నుండి ఒక టీమ్‌ను ఎంపిక చేసి ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడా మైదానం పరిశీలనలో మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, వార్డు మెంబర్ ఉప్పులూటీ గణేష్, నాయకులు గంగం మహేష్,మంచే రాజేశం, గెంటె ప్రశాంత్,లంకదాసరి మణిదీప్, పెద్ది శ్రవణ్, సుడిగేపు వెంకటేష్ మరియు క్రీడాకారులు ఉన్నారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాపెల్లి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన రాపెల్లి శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన కొక్కుల శ్రీనివాస్‌ను జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఎస్ ఎస్ కేబుల్ సీఈఓ రామలింగారెడ్డి, సిరిసిల్ల జిల్లా కేబుల్ ఆపరేటర్ అధ్యక్షుడు యట రాములు, ఇన్ కేబుల్ సీఈఓ కొలిపాక నర్సయ్య, ఎల్ ఆర్ టి ఛానల్ సీఈఓ లక్కం రమేష్, వరాల కృష్ణ, ఎస్ ఎస్ సి మేనేజర్ ప్రశాంత్, మోజెష్, రాము తదితరులు పాల్గొని శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ, రాపెల్లి శ్రీనివాస్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# రైతుల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

**కోరుట్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర వద్ద అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర రూ. 2వేల 4వందలు కల్పిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు. కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాల ని తెలిపారు. తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి, రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, మార్క్ఫెడ్ అధికారులు, తహసీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు పార్టీ ల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## బదిలీ అయిన కార్యదర్శి కి ఘనంగా సన్మానించిన సర్పంచ్ కుమార్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ఓబులాపూర్ లో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి కరబూజ తేజస్విని హైదరాబాద్ కు బదిలీ కాగా, శుక్రవారం రోజు స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ గ్యాతం కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కార్యదర్శి తేజస్విని విధులు సక్రమంగా నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు, ఎంపీఓ ఆమని, పీఆర్ డిప్యూటీ చంద్రశేఖర్, ఏఈలు జ్ఞానేశ్వర్, ఇబ్రహీం, ఏపీవో శ్రీనివాస్, ఉప సర్పంచ్ పొన్నం పెద్ద మల్లేశం, ఇన్చార్జి కార్యదర్శి రాధ ,మాజీ సర్పంచులు గుగ్గిళ్ళతిరుపతి, పుప్పాల మో ్న దయ్య, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజు గౌడ్, వార్డు సభ్యులు జోక రాజన్న, లకేష్, బూసి మహేష్, నాంపల్లి జల, మ్యాదరి రజిత, రాధా, నరసింహారెడ్డి పాల్గొన్నారు,

## అవకాడో పంటల సాగుతో రైతులకు ఎంతో లాభదాయకం

**జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి లత**

మల్యాల/ ప్రభాతవార్త



అవకాడో పంటల సాగు తో రైతులకు ఎంతో లాభదాయకమని జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి లత అన్నారు , శుక్రవారం మల్యాల మండలం ముత్యంపేట, మద్దుట్ల గ్రామాల పర్యటించి , క్షేత్రస్థాయిలో అవకాడో పంటల సాగు పరిశీలించి, అవకాడో పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై రైతులకు అవగాహన కల్పించారు, రైతులు అవకాడో కు మార్కెట్లో ఉన్న లాభాలను దృష్టిలో పెట్టుకొని పంటలను సాగు చేసి ఆదాయం పొంది అభివృద్ధిని సాధించాలని, ఆధునిక పద్ధతులను అనుసరించి నీటి నిర్వహణ ,ఎరువుల వినియోగం, వ్యాధి, పురుగుల నియంత్రణ చర్యలపై ఈ సందర్భంగా రైతులకు వివరించారు, ఈ సందర్భంగా, మద్దుట్లలో అవకాడో సాగుకు రైతు మల్లేశం ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరం పనితీరును పరిశీలించారు, డ్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ 90 శాతం అందజేస్తుందన్నారు, కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ సాయి కృష్ణ, మండల ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ కుమార్, ఫినోలెక్స్ డిసిఒ వెంకటేష్, రైతులు మల్లయ్య, రాజేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు,

## నేడు మల్యాలలో విద్యుత్ అంతరాయం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని మల్యాల తక్కలపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నెలవారి మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఈనెల 11 శనివారం ఉదయం 9:30 నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మల్యాల ఏఈ దూస దయానంద్ తెలిపారు, దీని కారణంగా మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల ,ముత్యంపేట, రాజారం ,నూకపల్లి ,మల్యాల క్రాస్ రోడ్ గ్రామాలకు, తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తక్కలపల్లి, మేడమ్ పల్లి, మానాల గ్రామాల వినియోగదారులకు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్నందున వినియోదారులు సహకరించాలని ఏఈ దయానంద్ కోరారు,

## కొండగట్టు అంజన్న సేవలో ప్రముఖ నటుడు సాయి ధరమ్ తేజ్

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయం ను శుక్రవారం తెలుగు చిత్ర ప్రముఖ నటుడుసాయి ధరమ్ తేజ్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్ర ఉత్స రణలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసుకుని దర్శించుకున్నారు, అనంతరం ఆలయ అర్చకులు సాయి ధరం తేజకు వేదొక ఆశీర్వాదం అందజేశారు, ఆలయ ఈవో అంజన రెడ్డి షాలో కప్పి సత్కరించి లడ్డు ప్రసాదం అందించారు, కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, ఆలయ సూపరిండెంట్లు , అర్చకులు పాల్గొన్నారు,

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**నూక పల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిత్య**

మల్యాల/ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్/ 2026 ప్రవేశ పరీక్షకు సంబంధించిన విద్యార్థుల కు హాల్ టికెట్లు విడుదలైనట్లు మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య తెలిపారు, 202627 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు 710 తరగతుల్లో మిగిలిన సీట్ల ప్రవేశాలకు సంబంధించి ఈ హాల్ టికెట్లను వెబ్సైట్లో కూడా అందుబాటులో ఉన్నాయని, ఈనెల 19న ఆదివారం ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు, ఆరవ తరగతికి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు, ఏడు నుండి పదో తరగతి వరకు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు, వెబ్ సైట్ లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేయుటకు విద్యార్థి రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ లేదా మొబైల్ నెంబర్ నమోదు చేసుకుని హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకొని అట్టి ప్రింటు ఒరిజినల్ ఐడెంటిటీ కార్డు తో పరీక్ష కేంద్రానికి హాజరు కావాలన్నారు,

## లో వోల్టేజ్ సమస్య నివారణకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం గొర్రెగుండంలో వ్యవసాయ మోటార్లకు లో వోల్టేజీ సమస్య వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నందున వ్యవసాయ రంగానికి అదనంగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం గ్రామ సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్య, విద్యుత్ అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ రంగు మహేందర్ లు ప్రారంభించారు, అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల నాణ్యమైన కరెంటు సరఫరాతో పాటు ఎటువంటి అంతరాయం లేకుండా మోటార్లకు విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకే లచ్చయ్య, రామన్నపేట విద్యుత్ ఉపకేంద్రం ఏఈ ఆకునూరి శ్రీనివాస్ తోపాటు రైతులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న రాజగోపురం ముఖ ద్వారం పరిశీలన

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ రాజ గోపురం ముఖద్వారాన్ని శుక్రవారం ఆలయ ఈవో అంజనా రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రధాన ముఖ ద్వారంకు ఉన్న ద్వారాలు రెండు విభిన్నమై ఉందని అంద విహీనంగా కనబడుతున్నందున వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు, అంతేకాకుండా ఆలయంలోని పరిసరాలలో కూడా ఆయన పరిశీలన జరిపి అప్పటికప్పుడే అధికారులకు చర్యలపై సూచనలు జారీ చేశారు,

# ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. శుక్రవారం రాఘవాపూర్ ఎస్ఈ కార్యాలయం దగ్గర గత 3 రోజులనుండి తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఆర్టిజన్లు చేస్తున్న నిరవధిక నిరసన కార్యక్రమానికి తాండ్ర సదానందం సంఘీభావం ప్రకటించారు. అనంతరం తాండ్ర సదానందం మాట్లాడుతూ, గత సంవత్సరం కాలం నుండి అనేకసార్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా, ఈ ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులు వారి సమస్యల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించకపోగా, వారిపై ఎస్మా ప్రయోగిస్తామని బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. సమ్మె చేయడం కార్మికుల జన్మహక్కు అని, ప్రభుత్వం



కార్మికుల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించకపోతే మరింత ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి, అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా ప్రయత్నం చేస్తామని సీపీఐ పార్టీగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లపల్లి నవీన్, చంద్రగిరి సతీష్, నాగరాజు, మల్లేష్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలోగా పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్ కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని మంథని, గోలివాడ, గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనాతో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండ ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చినా తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని



లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారేజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలని ఆదేశించారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ అండ్ అవుట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బి (ఆర్ అండ్ బి) ఈఈ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఈనెల 17, 18 తేదీలలో వరంగల్ లో జరగనున్న దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సుల్తానాబాద్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. వరంగల్ పట్టణంలోని పోచమ్మ మైదానంలో ఉన్న అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభలు ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో పేరుక లక్ష్మణ్, పేరుక సతీష్, క్యాదాసి రాజు, మోల్గూరి కళ్యాణ్, ఇంజపురి దేవదాస్, కల్వల మహేష్, కవ్వంపల్లి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ, తరతరాలుగా అణచివేత, వివక్ష, దోపిడి, పీడనలకు గురవుతున్న దళితుల అభ్యున్నతే సమితి ప్రధాన లక్ష్యమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ఎదుర్కొని సమానత్వాన్ని సాధించేందుకు ఈ మహాసభలు వేదికవుతాయని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన దశాబ్దాల తర్వాత కూడా దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన



రిజర్వేషన్లు అమలులో లోపాలు ఉన్నాయని, ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల కారణంగా వాటి ఉనికి ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వ పనితీరు సంతృప్తికరంగా లేదని విమర్శించారు. ఈ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు మహాసభలు కీలకమని అన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో పలు ముఖ్య నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు, అట్టడుగు వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయండి

### రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య

ఓదెల మండలం పొత్కపల్లి గ్రామం లోని ప్రసన్న గార్డెన్ లో ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కూతురి వివాహానికి హాజరైనా అనంతరం ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంట ల వరకు హైదరాబాదు నగరంలోని తార్నాక, మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సదస్సు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే సదస్సు కు ముఖ్య అతిథులు గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్లా శ్రీధర్ బాబు, వివేక్ వెంకట స్వామి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట విజయ రమణా రావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లను ఆహ్వానించడం జరుగుతుంది కావున పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఈ సమావేశంలో ఉద్యమ కారులను గుర్తించే కమిటీనీ ప్రకటించే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమం లో ఆర్ఎంపి పి.ఎం.పిల సంఘము జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ జర్నలిస్టల ఫోరమ్ కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్కలా నర్సింహా రెడ్డి, వెయ్యిగండ్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ యాదవ్, కొత్తిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు దొండపాటి శ్రీనివాస్ రెడ్డి, ఆగారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పెద్దపల్లి వార్త



## ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి బదిలీ

### గోదావరిఖనిలో న్యాయ వ్యవస్థలో మార్పులు


### రాష్ట్రవ్యాప్తంగా 35 మంది న్యాయమూర్తుల బదిలీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ. శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. ఆయనను హన్మకొండలోని లేబర్ కోర్టుకు మార్చుతూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో ఆయన స్థానంలో సంగారెడ్డి నుండి 4వ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తున్న లావణ్యను గోదావరిఖనికి నియమించారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ కార్యాలయం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు భాగంగా మొత్తం 35 మంది జిల్లా న్యాయమూర్తులను బదిలీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పరిపాలనా అవసరాలు, సేవల మెరుగుదల దృష్ట్యా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. గోదావరిఖని కోర్టులో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న లావణ్యకు న్యాయవర్గాల్లో స్వాగతం లభిస్తోంది. డాక్టర్ శ్రీనివాసరావు తన పదవీకాలంలో అనేక కీలక కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన బదిలీపై స్థానిక న్యాయవాదులు, సిబ్బంది మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. కొత్త న్యాయమూర్తి రాకతో కోర్టు వ్యవహారాల్లో మరింత చురుకుదనం వస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.



## జీపీఓపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, తిమ్మాపూర్ లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పాలనాధికారి పై గురువారం దాడి దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పెద్దపల్లి జిల్లా జిపిఓ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనఅత్యంతదురదృష్టకరమైందిగా, ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా భావించాల్సిన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని కండిస్తూ, మండల జి పి ఓ లు తిరుపతి, స్వామి, అన్వర్, శ్రీనివాస్, స్వాతి, రజిత తదితరులు పాల్గొని తహసీల్దార్ డాక్టర్ రాపెల్లి రాముడు కు వినతి పత్రం ఇచ్చారు విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే జీపీఓలకు రక్షణ కల్పించడంతో పాటు, బాధిత జీపీఓకు తక్షణ వైద్య సహాయం, పూర్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

## దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

### సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో ఎండకాలం దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడానికి సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు, ఉప సర్పంచ్ పర్స లక్ష్మి శంకర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు మాట్లాడుతూ భానుడి భగభగలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామ కేంద్రంలో తాగునీటి సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



డీఎంకు వినతి

**మంథని రూరల్ ప్రభాతవార్త :**

ఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డిఎం శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగాల కుదింపు పేరుతో బస్టాండ్ మరియు డిపోలో పనిచేస్తున్న మహిళ స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు రోజు పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉన్న కష్టజీవులను తొలగించి వారి పొట్ట కొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రంగా చేస్తున్న కష్టజీవులను తొలగించడం అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేయడమే అని అన్నారు ఆర్టీసీ యాజమాన్యం కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన స్వీపింగ్ కార్మికులను యధావిధిగా కొనసాగించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుల ఏల్పుల సురేష్ స్వీపింగ్ కార్మికులు రాజేశ్వరి, వెంకటమ్మ, రాజేశ్వరి, తదితర కార్మికులు పాల్గొన్నారు

# మంథని వార్త



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:**




రామగిరి మండలం నాగపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. వేసవి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ప్రయాణి కులకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ చలివెంద్రాన్ని ప్రయాణికులు బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు..

# అంత్యక్రియల్లో పాడె మోసిన సర్పంచ్ బండి స్వామి

అందరికీ ఆదర్శంగా నిలిచిన తాడిచర్ల పాలకవర్గం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



పదవిలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచు కోవడమే నిజమైన రాజకీయం అని తాడిచర్ల గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు శుక్రవారం నిరూపించారు. మంథని మండలం నాగపల్లి గ్రామంలో జరిగిన ఓ అంత్యక్రియల్లో తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు స్వయంగా పాడె మోసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మంథని మండలం నాగపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి ప్రస్తుతం తాడిచర్ల గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తల్లి అనారోగ్యంతో మరణించడంతో నాగపల్లి లో అంత్యక్రియలు నిర్వహించారు. తమ గ్రామంలో సేవలు అందిస్తున్న వ్యక్తి కుటుంబంలో జరిగిన విషాదాన్ని తెలుసుకున్న సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు వెంటనే అక్కడికి చేరుకున్నారు. పాడె మోసి నివాళులు అర్పించారు. బాధాతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అంతటితో ఆగకుండా, అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని పాడె మోసి నివాళులు అర్పించారు. గ్రామ కార్యదర్శి ఇంట్లో జరిగిన విషాదంలో భాగస్వాములై, పాడె మోయడం పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ బాధ్యతని ఈ సందర్భంగా తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి పేర్కొన్నారు. ఈ అంత్యక్రియల్లో వార్డు సభ్యులు కామ బాపు, మేనం రాకేష్ ఇందారపు శ్యామల శ్యామ్ కుమార్ , తాడిచర్ల గ్రామపంచాయతీ సిబ్బంది , నాగపల్లి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సెంటినరీకాలనీలో మహనీయుల స్ఫూర్తి దీక్ష

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో శనివారం మహనీ యుల స్ఫూర్తి దీక్ష నిర్వహిం చడం జరుగుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 11 నుండి 14 వ తేదీ వరకు బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి పుట్ట మదన్న ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి దీక్ష కార్యక్రమం చేపట్ట డమైనది. అందులో భాగంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి రోజైన ఏప్రిల్ 11 శనివారం న సెంటినరీకాలనీ లో పూలే అంబేద్కర్ చౌక్ వద్ద దీక్ష ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున దీక్ష పరులతో పాటు బీఆరెస్, టీబీజీకేఎస్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, బహుజనవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సోలార్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల బృందం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



మంథని మండలం గుంజ పడుగు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.3.20కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్‌ను శుక్రవారం రంగా రెడ్డి జిల్లా సహకార సంఘాల కార్యదర్శుల బృందం పరిశీలించింది. సోలార్ ప్లాంట్ లో మరో రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ బృందానికి వివరించారు. ఈ పవర్ ప్లాంట్ లో రోజుకు 5000 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, మార్కెటింగ్ అధికారి సైదులు, శంషాబాద్ సహకార సంఘం కార్యదర్శి అర్జున్, ఉప్పరగూడ కార్యదర్శి గణేష్, తుర్కయంజల్ కార్యదర్శి రాం దాసు, బాలానగర్ కార్యదర్శి జై హింద్, మంథని సహకార సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, సంగినవేని నరేష్, తదితరులు పాల్గొన్నారు

## కన్నాలలో చలివేంద్రం ఏర్పాటు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మండుతున్న ఎండలు వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల ఇబ్బందులు తెలుసుకొని కన్నాల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులు తో పాటు కన్నాల సిద్ధపల్లి రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు వ్యవసాయ కూలీలు దాహార్తి తీర్చేందుకై కన్నాల గ్రామ కూడలి వద్ద కన్నాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేసిన సర్పంచ్ గట్టయ్యను ప్రజలు ప్రయాణికులు భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముస్కుల కృష్ణవేణి ,వంగల కీర్తన, రామగిరి సంపత్ ,కావటి రజిత ,పంచాయతీ కార్యదర్శి మధుకర్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు కావటి సందీప్, అడిచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలం రచ్చపల్లి గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రజలకి ప్రయాణికులు వేసవిలో దాహార్తిని తీర్చడానికి రచ్చ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక వర్గం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయగా శుక్రవారం సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మాజీ సర్పంచ్ కనవన శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మిరియాల ప్రసాద్ రావ్, ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం, వార్డ్ సభ్యులు వంకు డోత్ సమ్మక్క, పంచాయతీ కార్యదర్శి పోషం సింగనవేన మల్లేష్,అశోక్, సతీష్, ఐలికొమురయ్య,సిరిశెట్టి మొగిలి,వడ్లకొండ రామస్వామి,ఆషాడం కుమార్ సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

**మంథని రూరల్ ప్రభాతవార్త:** మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ప్రారంభించారు. రచ్చపల్లి గ్రామ ప్రజల కోసం ఉపాధి హామీ పనులు కుమ్మరి కుంట చెరువులో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన వారు ఉపాధి హామీ పనులు చేయడానికి ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం,వార్డ్ సభ్యులు వంకు డోత్ సమ్మక్క, సాధుల రాజేందర్, పిల్డ్ ఆఫీసర్ ఉదరీ సదయ్య. శనిగరం సాగర్, పొన్నం మొగిలి, వడ్లకొండ రామస్వామి, కొల్లూరి సతీష్, మల్లబోయిన బాణయ్య తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఖమ్మంపల్లి వాసి కరీంనగర్‌లో మిస్సింగ్

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బిళ్ల బుచ్చయ్య అనే 60 ఏళ్ల వృద్ధుడు కరీంనగర్‌లో మిస్సయ్యాడు. అతని ఆసుపత్రిలో చూపించేందుకు కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తీసుకెళ్లగా శుక్రవారం సాయంత్రం 56 గంటల ప్రాంతంలు కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు వాపోయారు. అతనికి మానసిక స్థితి బాగా లేదని తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే 9550868722, 9704614372, 8790494017 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సెలవులో వెళ్లిన జిల్లా అధికారి ?

ఇన్చార్జిగా బాధ్యతలు ఎవ్వరికీ ఇవ్వని వైనం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో జిల్లా అధికరిగా పని చేస్తున్న ఓ అధికారి సెలవులో వెళ్లినట్లు సమాచారం. కాగా సెలవులో వెళ్లిన జిల్లా అధికారి ఇన్చార్జిగా ఎవరికి బాధ్యతలు ఇవ్వకుండానే వెళ్లాడు. కాగా ఉన్నత అధికారులకు కూడా సమాచారం ఇచ్చాడు లేదో అని పలువురు అధికారులే చర్చించుకోవడం గమనార్హం.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్నదాతకు అండగా సర్కార్

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి:ప్రభాతవార్త:



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం డిసిఎంఎస్‌ల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మాజీద్, ఏవో కరుణ,, మార్కెట్ కార్యదర్శి వరలక్ష్మి , చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, జెల్లా అఖిల అనిల్ యాదవ్, ఆకుల సుమన్ గౌడ్, కాసం రాజశేఖర్, మ్యాక స్వామి, కాశ అంజలి గంగాధర్, ఉపసర్పంచ్ లు గురిజెల బుచ్చిరెడ్డి, ఆవునూరు శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు కొక్కుల జలంధర్, ఉట్కూరి సురేందర్ రెడ్డి, కట్ట లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్న, చిర్ర దిలీప్, చిర్ర గంగాధర్, కొండ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రవణ్ మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెల్లడి

ముత్తారం, ప్రభాతవార్త:



శ్రవణ్ మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శుక్రవారం ముత్తారం మండలం ఓడెడ్ గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పోయి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న మారెల్లి శ్రవణ్ అంత్యక్రియల్లో పుట్ట మధూకర్ పాల్గొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన



ప్రభుత్వం, రెండున్నర ఏళ్లు గడిచినా రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే సొంతంగా ఐటీ కంపెనీలు ఉన్నా మంథనిలో ఒక్క కంపెనీ కూడా పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలను 40 ఏళ్లుగా మోసం చేస్తున్నారని, శ్రవణ్ మరణంతోనైనా దుద్దిళ్ల కుటుంబం కళ్లు తెరవాలని హితవు పలికారు. ప్రజల బాగోగులు పట్టించుకోకుండా ప్రభుత్వం కేవలం రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు పాపా రావు, పూదరి మహేందర్, షేరు స్వామి తదితరులున్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా వైద్య శిబిరం

### - డాక్టర్ చెన్నమనేని వికాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ చెన్నమనేని వికాస్, డాక్టర్ దీప తెలిపారు. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వ్యంలో వేములవాడలోని మున్నూరు కాపు సత్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 563 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా అత్యవసర సేవలు అవసరమున్న 52 మంది రోగులను ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సకల్పంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని అన్నారు. బిజెపి టౌన్ ప్రెసిడెంట్ రాపల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, వేములవాడ టౌన్ కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్, బోనాల సాగరిక శివ, చిన్నముత్యం, తోట రాజు, రాజశేఖర్, హరీష్, బండి మల్లేశం, గోపు బాలరాజు, రేగుల సంతోష్‌బాబు, వివేక్ రెడ్డి, కట్కం శ్రీనివాస్, బచ్చు వంశీ, రేగుల రాజ్‌కుమార్ తదితరులున్నారు.




## రామగుండం లో మూడో రోజుకు చేరిన విద్యుత్ సమ్మె

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ప్రాంతంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఆర్టిజన్ కార్మికులను విద్యుత్ శాఖ సేవా నియమాల ప్రకారం మార్పిడి చేయాలని డిమాండ్ చేస్తూ వారు సమ్మె బాట పట్టారు. తమ సమస్యలు న్యాయమైనవేనని, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని కార్మికులు కోరుతున్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆర్టిజన్ నాయకులు హెచ్చరించారు. సమ్మె శిబిరాన్ని వివిధ కార్మిక సంఘాలు, రాజకీయ నాయకులు సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు. కందుల సంధ్యారాణి, ఎన్. బిక్షపతి, కే. విశ్వనాథ్, టి. రమేష్, జి. రాములు, కొల్లూరి రాజు, ఐ. కృష్ణ, ఈ. నరేష్, ఈ. రాజేందర్ తదితరులు పాలొన్నారు. సమ్మెకు ఐక్య చర్య కమిటీ మద్దతు తెలుపుతూ కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ నాయకులు కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, మల్లారపు ప్రభాకర్, జి. కిరణ్, ఎస్. రవి, బోరే శ్రీనివాస్, సందీప్, శ్రీనాథ్, ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## నేడు ధర్మపురిలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని అపోలో రిచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో, ధర్మపురి పట్టణ ఆర్యవైశ్య సంఘం సహకారంతో ధర్మపురి పట్టణంలో ఈ నెల 11 న, శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అపోలో రీచ్ ఆసుపత్రి లో చీఫ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ధర్మపురికి చెందిన రేణికుంట సంతోష్ కుమార్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని న్యూ టీటీడీ కళ్యాణ మండపంలో ఉదయం 8 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని, అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు సైతం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని సంతోష్ కుమార్ కోరారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని దేవికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గోగురి సతీష్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ డైరెక్టర్ చాట్ల విజయభాస్కర్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందగా, అతుపల్లి గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి తండ్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరగల శ్రీనివాస్, కడారి తిరుపతి, మల్లేశం, తడగొండ రాజు, చెట్ల కిషన్, మంద అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, ఐలేని వంశీధర్ రావు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### ఎస్సై మహేష్

ధర్మపురి, ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్సై మహేష్ హెచ్చరించారు. ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం పోలీస్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారితో పాటు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, మైనర్లు నడుపుతున్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లకు తమ తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యం

- రోల్ మోడల్‌గా కరీంనగర్ నిలుస్తుంది
- అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతానికి ప్రత్యేక కృషి
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష ్యంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కరీంనగర్ జిల్లా రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిపి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13 వ తేదీ నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు.అందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష ్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ట్రాఫిక్ రూల్స్ పై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. పక్కా ప్రణాళికతో మండలాలు గ్రామాల వారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు పాటించాలని కోరారు. విధిగా హెల్మెట్ సీటు బెల్టు తోపాటు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాల్లో పోలీసు ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అరైవు అలైవు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక



కృషి చేయాలన్నారు. గ్రామాలు మండలాల వారిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలందరికీ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సామాజికంగా బాధ్యత మరింత పెరిగేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ వాహనదారులు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.మొదటిరోజు (13వతేది సోమవారం) ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు 14వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాల వద్ద వాహనదారులు,విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.15వ తేదీన ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 16వ తేదీన పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు,చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఆటో,బస్సు,లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్.. సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. 17వ తేదీన ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా 17వ తేదీన కరీంనగర్ పోలీస్ పోలీసు పేరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18వ తేదీన వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనపై జరిమానాలు విధించకుండా,కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం జరుగుతుందని సిపి తెలిపారు.రహదారి భద్రత అనేది కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని సిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, ఆర్టీసీ, ఆర్ అండ్ బి,విద్యాశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త:



రైతులు తాము పండించిన మొక్కజొన్న పంటను మద్దతు ధరతో విక్రయించేందుకు ఏర్పాటు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతేడాది కంటే మొక్కజొన్న పంట ధర్మపురి నియోజకవర్గంలో 25 శాతం అధికంగా పండిందని వివరించారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి,మద్దతు ధర పొందాలని సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు రైతుల సమస్యల్ని పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు పండించిన ధాన్యంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యవంతులు కావాలి

- చిన్నారుల క్రమశిక్షణలో మహిళాల పాత్ర కీలకం
- కుటుంబ విలువలు కాపాడుకోవాలి
- జగిత్యాలలో మహిళా చైతన్య బైక్ ర్యాలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహిళలు చైతన్యవంతులు కావాలని భారతీయ సంస్కృతిని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని హిందూ మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఉద్దేశించి పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల్ పట్టణ హిందు మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యానగర్ రామాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ధరూర్ క్యాంపు లోని కోదండ రామాలయం వరకు సాగింది. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్పదైన భారతీయ సంస్కృతిని కుటుంబ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు సంఘటితంగా ఉంటూ కుటుంబాలను హిందూ విలువల ఆధారంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. తమ పిల్లలను విదేశీ సంస్కృతికి దూరంగా పెంచాలని, కట్టు, బొట్టు ఆచార వ్యవహారాలపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, స్వదేశీ జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ బైక్‌ర్యాలీలో కౌన్సిలర్ అరవ లక్ష్మి వీరబత్తిని కవోష్ణ, బీరెల్లి స్వప్న, బోనాల సునీత, ,డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ గూడూరు శ్రీలత, డాక్టర్ మోర రోజ, డాక్టర్ రాచకొండ నాగరత్న డాక్టర్ మృదుల, పెద్ది అశ్విని, సామ రజిత, బట్టు దీప, సంతోషిని, గుండేటి స్వప్న, భారతి,సుజాత,అడ్వకేట్ అనురాద ప్రభుత్వ లెక్చరర్ జ్యోత్స్న, హిందూ మహిళా వేదిక, సేవికాసమితి బాధ్యులు కవోష్ణ, స్వప్న,స్రవంతి, సునీత, అశ్విని, భారతి, దీప, మధురిమ, సుజాత స ప్రశాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మెటుపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, రైతులు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,వయోవృద్ధులు, వికలాంగులు,ట్రాన్స్ జెండర్ సాధికారిత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు.మెటుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని,రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర వద్ద అమ్ముకోవాలని కోరారు.రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర రూ.2400లు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని,రైతుల సంక్షేమం మా మొదటి ప్రాధాన్యత అని తెలిపారు.రైతులకు లాభదాయ కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, తూకం,నిల్వ,చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి,రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా,తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, తహసీల్దార్ నీత, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిపిరెడ్డి అంజిరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి జన్మదిన వేడుకలు..

*మానకొండూర్,ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా




మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, దవ్వ శ్రీనివాసరెడ్డి, రామిడి శ్రీనివాసరెడ్డి, మండల నాయ కులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రవీంద్ర చారి ప్రజల ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం రవీంద్ర చారి కి మండల కాంగ్రెస్ నేతలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం మనసు మార్చాలని మానసా దేవికి గ్రామస్తుల ముడుపులు...!

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్ణయంపై స్థానిక సిర్సపల్లి గ్రామస్తులు వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్న గ్రామస్తులు..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరుతూ గ్రామ దేవత మానసా దేవికి ముడుపులు కట్టారు. మానసా దేవికి ఎవరు మొక్కులు మొక్కుకున్నా వారి కోరికలు తప్పక తీరుతాయని గ్రామస్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా గ్రామ నేతలు మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, నీరు కలుషితమై గ్రామాల్లో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు నాశనమవు తాయని, తద్వారా రైతులు ఆర్థికంగా దెబ్బతింటారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం వాహనాల రాకపోకలు, వ్యర్థాల దుర్వాసనతో జీవన ప్రమాణాలు పడిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, ఉప సర్పంచ్ జనగామ రాజేశ్వర రావు, మాజీ సర్పంచ్ లక్ష్మాజీ లతో పాటు రామారావు, సంజీవ రెడ్డి, బిక్షపతి, లింగారెడ్డి, తిరుపతి రావు, లింగారావు, రవీందర్ రావు, ప్రకాష్ రావు, మల్లారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ ముందు హుజురాబాద్ సమస్యలను ఏకరువు పెట్టిన ఎమ్మెల్యే.. కౌశిక్‌రెడ్డి

### తక్షణమే డంపింగ్ యార్డు రద్దు చేయండి..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో చిరకాలంగా తిష్టవేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమస్యలపై ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు నియోజకవర్గ ప్రజలకు ప్రాణసంకటంగా మారిందని, పంట పొలాలు, పశుపక్షాదుల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణరావు ముందు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సమస్యలను ఏకరువు పెట్టారు. ఐదు మండలాల పరిధిలోని ప్రజలను పట్టిపీడిస్తున్న చిరకాల సమస్యలను, డంపింగ్ యార్డు నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సిఎస్‌కు అందజేసారు.

రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌ల నుండి ప్రతినిత్యం 8వేల టన్నుల వ్యర్థ పదార్థాలను ఆ ప్రాంతాల నుండి తీసుకువచ్చి హుజురాబాద్ డంపింగ్ యార్డులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు చేరవేయడం విషపూరితమైన రసాయన పదార్థాలతో వాటిని బాయిల్డ్ చేయడం వల్ల 30-40 గ్రామాలు విషపు వాయువు కోరల్లో చిక్కుకుని వ్యర్థాల వల్ల భూగర్భజలాలు, పంట పొలాలు, పశుపక్షాదులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, తక్షణమే చర్యలు తీసుకుని హుజురాబాద్-సిర్సపల్లి ప్రాంతంలో నిర్మాణాలు నిలిపివేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సిఎస్‌కు మొరపెట్టుకున్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటుపై గత 20రోజులుగా అఖిలపక్షాలు, కులసంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నేతలు డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఐక్యంగా పోరాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలు, అన్ని పార్టీల మనోభావాలను గౌరవించి, హుజురాబాద్ ప్రాంతాన్ని రక్షించాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు అమలైతే హుజురాబాద్ ప్రాంతం తారు ఏడారిగా మారిపోతుందని, ప్రజలు కొద్ది సంవత్సరాలలోనే కరోనా వైరస్ వ్యాధికంటే ఆరోగ్యాలు బక్కి చిక్కి శఖలాలుగా మారి ప్రాణాలు కోల్పోతారని ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

**కల్వల ప్రాజెక్టుపై.. ఇంత నిర్లక్ష్యమా..?**

కరీంనగర్ జిల్లాలోనే మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో ఏనాడో నిర్మించిన కల్వల ప్రాజెక్టు వల్ల వీణవంక మండలంలోని అనేక గ్రామాలలో పంటభూములు సాగవుతాయని ప్రజలకు ఉపాధి లభిస్తుందని, ఆనాడు వరదలకు కొట్టుకుపోయిన కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులకై అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 70కోట్ల రూపాయలు నిధులు కేటాయించి డిపిఆర్‌లు సిద్దం చేసినప్పటికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించకపోవడంతో ఆ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తయితే హుజురాబాద్ నియోజకవర్గంలో 6వేల ఎకరాల పంటభూములకు సాగునీరు అందడంతో పాటు ప్రజలకు, పశుపక్షాదులకు సంపూర్ణ తాగునీరు అందుబాటులోకి వస్తుందని రైతుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసారు.

**అసంపూర్తిగా రహదారులు.. ప్రజల ఇబ్బందులు**

హుజురాబాద్ నియోజకవర్గంలో పలు మండలాల పరిధిలో రహదారుల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని వీణవంక మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పూర్తికాక ఆగిపోవడం జరిగిందని, జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాలలో ప్రధాన రహదారులు, రాచపల్లి నుండి నాగంపేట, రాచపల్లి బూజునూరు, కనుకులగిద్దె నుండి చెల్పూర్ రోడ్ల కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిర్మాణాలు ఆగిపోయాయని ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని, ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో పనులు పూర్తయిన పెండింగ్ బిల్లుల విడుదలకై ఆయన విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్‌లు పనులు పూర్తి చేసిన సంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి బిల్లులు విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి మొరపెట్టుకున్నారు.



## పోరాటాల ద్వారానే డంపింగ్ యార్డు రద్దును సాధిద్దాం

**-- బిజెపి కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

పోరాటాల ద్వారానే డంపింగ్ యార్డ్ రద్దవుతుందని, దీనికోసం అందరం కలిసికట్టుగా ప్రయత్నిద్దామని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు 18వ రోజుకు చేరగా లారీ అసోసియేషన్ సభ్యులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ - వరంగల్ నగరాల చెత్తతో పాటు తొమ్మిది మున్సిపాలిటీల చెత్తను హుజురాబాద్ లో వేయడానికి డంపింగ్ యార్డ్ మంజూరు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని అన్నారు. తెలంగాణ పోరాటాలకు అడ్డా అని, అలాంటి పోరాటాలకు నిలయమైన కరీంనగర్, హుజురాబాద్ లలో ప్రజలను ఇబ్బందులు పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ఎలా పోరాటం చేసి సాధిస్తారో మరోసారి ప్రభుత్వానికి తెలియచెప్పాలని అన్నారు. ప్రజల సంక్షేమం కాకుండా వ్యాపారస్తుల ప్రయోజనాల గురించి ప్రభుత్వం ఆలోచిస్తే ప్రజలు తిరగబడతారు అన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తిం చాలన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు ప్రజలు చేస్తున్న నిరసనలకు



తాను మద్దతు ఇస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, సలీం, సాధిక్, అ ఖిలపక్ష నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గుడిపాటి జయపాల్ రెడ్డి, కట్కూరు మల్లారెడ్డి, పోల్సాని రామారావు, కిషన్ రెడ్డి, వెంకట్రావు, హనుమంత రావు, చందుపట్ల జనార్ధన్, వెంకన్న ప్రభాకర్ పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీరింగ్ లో ఫీల్డ్ వర్క్ విధులు చాలా ముఖ్యం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు క్షేత్రస్థాయి విధులు( ఫీల్డ్ వర్క్) చాలా ముఖ్యమని ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సివిల్ విభాగ విద్యార్థులకు ఎక్కువ ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ఆఫీసులో పనిచేసే ఉద్యోగాలకు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పెద్ద పెద్ద నిర్మాణాలు జరిగే స్థలాలు, నీటిపారుదల ప్రాజెక్టులు వద్ద పని చేయుటకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయి విధులకు అనుభవం పెరిగిన కొద్ది జీతం కూడా గణనీయంగా పెరుగుతుందని డాక్టర్ శంకర్ అన్నారు. విద్యార్థులు కళాశాల చదువు పూర్తి చేసుకొని సమాజంలోకి అడుగుపెడుతున్నారన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కళాశాల రక్షణలో ఉన్నారన్నారు. విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ... చివరి సంవత్సర విద్యార్థులకు ఇప్పటికే క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో చాలా ఉద్యోగాలు వచ్చాయన్నారు. విద్యార్థులు మొదట ఏదైనా ఒక చిన్న ఉద్యోగమైన చేసి ఆ తర్వాత మంచి ఉద్యోగాలకు ప్రయత్నాలు



చేయాలన్నారు. డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్ కు సంబంధించిన కంప్యూటర్ సాఫ్ట్ వెర్ లో నేర్చుకోవా లన్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రజ్ఞ, దివ్య, రాణి, నిశాంత్, ఆలియా, జగన్, నవీన్, కిరణ్, మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లందుకుంట ఆలయ హుండీ అక్షరాల 20లక్షలు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట 2026



బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 తేదీ వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు వచ్చినవి. మిశ్రమ బంగారం 6 గ్రాములు మిశ్రమ వెండి 225 గ్రాములు వచ్చినవి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి.సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్, సిబ్బంది మోహన్,మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్,రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి.....

### సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ కోరారు.శ్రీసత్యసాయి బాబా శత జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 12, 13,14 ఆది, సోమ మంగళవారం లలో శ్రీ సనాతన భాగవత భక్త సమాజము వారిచే 395 వ దేవతామూర్తుల కళ్యాణ



మహోత్సవాలను స్థానిక సత్యసాయి మందిరంలో ఏర్పాటు చేసినట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆదివారం సీతారామస్వామి కళ్యాణం, రెండవ రోజు సోమ వారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, మూడవరోజు మంగళవారం హను మత్ సువర్చల కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజు ఉదయం కార్యక్రమాలలో భాగంగా కల్యాణ మహోత్సవాలు, దేవతా మూర్తుల దివ్య దర్శనం ప్రతి ఒక్కరికి కల్పించబడుతుందని అనంతరం మధ్యాహ్నం 1గం కి భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం ప్రవచనాలు సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం మహా మంగళహారతి భక్తులందరికీ ఆశీర్వ చనం తీర్థప్రసాదాలు అందజేయ బడతాయని భక్తులందరూ మూడు రోజులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఉమ్మడి కరీంనగర్ అదనపు జిల్లా జడ్జిల బదిలీలు

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు అదనపు జిల్లా జడ్జిలను బదిలీ చేయడంతో పాటు వారి స్థానంలో ఇతరుల నియామకాలు చేపడుతూ హైకోర్టు రిజిస్ట్రార్ విజిలెన్స్ ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు.వారిలో కరీంనగర్ రెండవ అదనపు జిల్లా జడ్జిగా ఉన్న సాధనను ఎల్బీనగర్ కు బదిలీ చేయగా,ఈ స్థానంలో రంగారెడ్డి ఫ్యామిలీ కోర్టు జడ్జి పావనిని నియామకం జరిపారు. ఎల్బీనగర్ స్పెషల్ సెషన్స్ జడ్జిగా ఉన్న ఎన్ సంతోష్ కుమార్ ను కరీంనగర్ ప్రత్యేక ఏసీబీ కోర్టు న్యాయమూర్తిగా నియామకం జరిపారు.జగిత్యాలలో పనిచేస్తున్న సుగాలి నారాయణను నిజామాబాదుకు, సంగారెడ్డిలో పనిచేస్తున్న జి.సునీతా రవీందర్ రెడ్డిని జగిత్యాలకు బదిలీ చేశారు. గోదావరిఖనిలో పనిచేస్తున్న టి.శ్రీనివాసరావును హనుమకొండ లేబర్ కోర్టుకు బదిలీ చేయగా,ఆయన స్థానంలో సంగారెడ్డి లో పనిచేస్తున్న కోట్ల లావణ్య బాల్ రెడ్డి నియామకం జరిపారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్,ప్రభాతవార్త:

మానకొండూర్, మండలం గంగిపల్లి గ్రామంలోని మణికంఠ ఫంక్షన్



హాల్లో నిర్వహించిన వివాహ వేడుకల్లో శుక్రవారం జూల సరమ్మ ఎల్లయ్య కూతురు వివాహ వేడుకల్లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు.ఈవేడుకలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఒగ్గు దామోదర్, బండారి రమేష్, మోరపల్లి రమణారెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి , కొండ్ర సురేష్, ముక్కెర సతీష్, కనుకం రాకేశ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపు అంజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన గోపు అంజిరెడ్డి కాంగ్రెస్ నేత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ మృతుడి కుటుంబాన్ని, వారి సోదరులు గోపు శ్రీనివాస్ రెడ్డి, గోపు ఈశ్వర్ రెడ్డిలను పరామర్శించారు. ముందుగా అంజిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుమల్



రెడ్డి, రంగపేట, మద్దికుంట గ్రామాల సర్పంచులు రాంరెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేశ్, మండల నాయకుడు కొత్త సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి నిర్వహణ కోసం అన్ని పార్టీతో సమావేశం

### నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 పురస్కరించుకొని పట్టణంలోని అన్ని పార్టీలతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏర్పాట్లకు పట్టణ పరిధిలోని ఆల్ పార్టీ,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల యొక్క సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. తదనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని మా పాలకవర్గం రాజకీయ పార్టీలకు కులమతాలకు అతీతంగా అనునిత్యం జమ్మికుంట పట్టణ ప్రజలకోసం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు పట్టణ అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు ఆదేశాలు ధిక్కరించిన నాయకులు, అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

### .పట్టా ఉన్న పశువుల కొట్టాన్ని కూల్చారు.

### న్యాయం చేయాలని బాధితుడి ఆవేదన

తిమ్మాపూర్, ప్రభాతవార్త :

తిమ్మాపూర్‌మండలంలోని నుస్తులాపూర్ పాత గ్రామానికి వెళ్లే దారి పక్కన ఉన్న పశువుల కొట్టాలను దౌర్జన్యంగా కూల్చివేశారని బాధితుడు నుస్తులాపూర్ గ్రామస్తుడు దూల్మంటి అనూప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిమ్మాపూర్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.



నుస్తులాపూర్ లో సుమారు 60ఏళ్లకు పైగా నక్ష దారి ఉందని, దాని పక్కనే ఉన్న పట్టా భూమిలో తన తాతలు పశువుల కొట్టాలు నిర్మించారని బాధితుడు తెలిపాడు. పక్క వారు భూమిని సర్వే చేయించుకుని తమ పట్టా స్థలంలో దారి ఉందంటూ తన భూమిలోకి వచ్చారని తెలిపారు. దీనిపై గ్రామంలో పంచాయతీలు జరిగాయని చెప్పారు. పశువుల కొట్టాలు తొలగించాలని నుస్తులాపూర్ పంచాయతీ కార్యదర్శి నోటీసు జారీ చేస్తే తాము హై కోర్టుకు, జిల్లా కోర్టుకు వెళ్లినట్లు, కోర్టు సైతం స్టే ఆర్డర్, ఇంజక్షన్ ఆర్డర్ ని ఇచ్చాయని అనూప్ రెడ్డి తెలిపారు. ఆర్డర్లు అధికారులతోపాటు పక్క భూమి వారికి వచ్చాయని అన్నారు. కోర్టు ఆదేశాలుండగా రాజకీయ నాయకులు, అధికారులు, నాయకుల సహకారంతో పక్క భూమి వారు దౌర్జన్యంగా తమ పశువుల కొట్టాలను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై కోర్టు ఆదేశాలు చూపిస్తూ పోలీసు, రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లితే పట్టించుకోవడం లేదని అనూప్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా కోర్టు ఆదేశాలను ధిక్కరించిన వ్యక్తులతోపాటు అధికారులు, నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు. విలేకరుల సమావేశంలో ఆయన వెంట చింతల ఎల్లారెడ్డి, శంకర్, నారాయణ స్వామి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. కాగా దీనిపై తిమ్మాపూర్ తహశీల్దార్ శ్రీనివాస రెడ్డిని వివరణ కోరగా కూల్చివేతకు తమకు సంబంధం లేదని, 858 సర్వే నంబర్ లో పశువుల కొట్టాలు లేవని, నక్షా దారిలోనే కొట్టాలు ఉన్నాయని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్

మానకొండూర్,ప్రభాతవార్త :

జూబ్లీనగర్ కు చెందిన ఇద్దరు కవల పిల్లలను ఆస్తి కోసం కన్న తండ్రి, కుటుంబ సభ్యులతో కలిసి బావి లో పడేసి హత్య చేసిన ఘటన తెలిసిందే. కవల పిల్లల తల్లి మోనిక తల్లి స్వగ్రామమైన లక్ష్మీ ష్పూర్ లో తల్లిదం డ్రులైన రుక్కమ్మ రాయమల్లు వద్దనే ఉంటుంది. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను, రాయమల్లును బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కవల పిల్లలను హత్య చేసిన తండ్రిని వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని జీవిఆర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ,మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల సతీష్ కుమార్, వార్డు సభ్యులు రాపాక మధుకర్,వీర్ల కోటేష్ ,మాజీ నాయకులు వీర్ల దిలీప్,నాయకులు ఎర్ర మల్లయ్య,తొంటి అశోక్,బండారి రవి,ఎర్ర హరీష్,ఎర్ర అనిల్, అనగోని రాజేశ్వర్, అడ్డగుంట శ్రవణ్ పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, సెస్ డైరెక్టర్ గౌరి నేని నారాయణరావు, సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ బాబు లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష ్యంగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు తొలగిపోయి, నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని వెల్లడించారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

## సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డులో రూ. 2.81 కోట్లతో కొత్త 33/11 కె.వి సబ్‌స్టేషన్ మంజూరు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల పట్టణ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన , అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించే లక్ష ్యంతో, సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డు వద్ద కొత్తగా 33/11 కె వి సబ్‌స్టేషన్ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ అనుమతులు మంజూరు చేసిందని రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బిక్షపతి తెలిపారు . ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మొత్తం రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు ..ఈ కేంద్రంలో 15.0 ఎం వి ఐ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నారు.విద్యుత్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఈ సబ్‌స్టేషన్ నుండి 4 కొత్త 11 కె.వి ఫీడర్లను (ఫీడర్1, 2, 3 మరియు 4) నిర్మించనున్నారు. సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో రోజురోజుకూ విద్యుత్ డిమాండ్ , లోడ్ విపరీతంగా పెరుగుతోంది. క్షేత్రస్థాయి అధికారుల నివేదికల ఆధారంగా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ .ఈ తెలిపారు. ఈ కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా సిరిసిల్ల మండలంలోని వేలాది మంది వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు

## యోగా రోజూ సాధన చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని



వెల్లడించారు. ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ ్మరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం పరిమళించిన మహర్షి...

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడంలోనే అసలైన మానవత్వం ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని మహర్షి హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు చాటిచెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ చిన్నారి చికిత్స కోసం తమ వంతు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, ఆ బిడ్డ చదువుకు భరోసా ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారు.స్థానిక మహర్షి హైస్కూల్‌లో అంబటి సహస్ర అనే బాలిక నాలుగో తరగతి చదువుతోంది. గత కొంతకాలంగా సహస్ర తీవ్రమైన కాలేయ (లివర్) సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చిన్నారిని పరీక్షి ంచిన వైద్యులు, ప్రాణాలు కాపాడాలంటే అత్యవసరంగా లివర్ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని, అందుకు దాదాపు రూ. 20 లక్షల వరకు ఖర్చవుతుందని స్పష్టం చేశారు.సహస్ర తండ్రి అంబటి వేణు ఒక సాధారణ పవర్‌లూమ్ కార్మికుడు. అంత భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం ఆ పేద కుటుంబానికి తలకు మించిన భారంగా మారింది. తమ బిడ్డ ప్రాణాలను కాపాడుకోవడానికి వారు పడుతున్న ఆవేదనను చూసి స్కూల్ యాజమాన్యం చలించిపోయింది.తమ పాఠశాలలో చదివే విద్యార్థినిని కాపాడుకోవాలని సంకల్పించిన స్కూల్ కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత విద్యార్థులు, ఉపాధ్యాయులను సమన్వయం చేశారు. తమకు తోచిన రీతిలో అందరూ కలిసి విరాళాలు సేకరించారు.సేకరించిన



విరాళాలు సహస్ర తండ్రి వేణుకు, పాఠశాల తరఫున సేకరించిన రూ. 55,000 నగదును శుక్రవారం అందజేశారు. కేవలం నగదు సాయంతోనే ఆగకుండా, ఆ కుటుంబ ఆర్థిక స్థితిని అర్థం చేసుకున్న యాజమాన్యం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి సహస్రకు పూర్తి ఉచిత విద్యను అందిస్తామని, ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రకటించింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆపద సమయంలో ఒక విద్యా సంస్థ కేవలం చదువుకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.“నా బిడ్డ ప్రాణాలను కాపాడటంలో తోడ్పడిన మహర్షి స్కూల్ యాజమాన్యానికి, తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నా జీవితాంతం రుణపడి ఉంటానని తండ్రి అంబటి వేణు (సహస్ర తండ్రి) అన్నారు.మహర్షి హైస్కూల్ చేసిన ఈ సాయం మరిన్ని విద్యా సంస్థలకు, వ్యక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది

## ప్రతి గ్రామం లో మూడో కన్ను

**సీసీ కెమెరాల తో ప్రజలకు భద్రత**

**దామెర ఏప్రిల్ 10,ప్రభాత వార్త**

ప్రజల భద్రతలో భాగమైన మూడో కన్ను (సీ సీ కెమెరాలు) పనిచేస్తున్నాయని దామెర ఎస్సై శ్రీ కొంక అశోక్ అన్నారు. శుక్రవారం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామస్తులతో ఎస్సై సమావేశం అయ్యారు. ప్రధానంగా ఈ సమయంలో ఎక్కువగా దొంగతనాలు జరగనున్న నేపథ్యంలో సీసీ కెమెరాల ఆవశ్యకతను వారికి ఎస్సై తెలియజేశారు. కమ్యూనిటీ సీ సీ కెమెరాల ఉపయోగం వాటివల్ల కలిగే భద్రత వాటి వల్ల ఇటీవల చేధించిన దొంగతనాల గురించి ఎస్ఐ అశోక్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి వాడలను కవర్ చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఏర్పాటు చేసుకునేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంఘాలు, యువకులు, దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



పలువురు సర్పంచ్లు కెమెరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకుంటామని తమ గ్రామాన్ని చోరీల రహిత గ్రామంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు ప్రజా ప్రతినిధులను ఎస్ఐ అభినందించారు. ప్రతి గ్రామంలో ఎవరి ఇంటి ముందు వారు సీసీ కెమెరా అమర్చుకోవాలని యజమానులకు చెప్పి వారు ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని ఎస్సై సూచించారు.

## పోటు రంగారావుపై ఎన్.ఐ.ఏ అక్రమంగా పెట్టిన ఉపా చట్టం కేసును ఎత్తివేయాలి

**ఏప్రిల్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ ( ఎన్ఐఏ ) కుట్రపూరితంగా దేశ ద్రోహం, ( ఉప ) చట్టం కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం నాడు హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కే.ఎస్) జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తన నిరంకుశత్వంతో ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. గత 50 ఏళ్లుగా కామ్రేడ్ పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష ్యంగా రాజ్యాంగబద్ధంగా ప్రజా ఉద్యమాలను నడుపుతున్నారని గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికం మరియు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. రాజ్యాంగ పరిధిలో ఉంటూ ప్రభుత్వాల ఉల్లంఘనలను ప్రశ్నించడం నేరం ఎలా అవుతుంది?“ అని ఆయన ప్రశ్నించారు. ఖిఉపాఖి చట్టం కింద కేసు నమోదు చేసిన ఎన్ఐఏ ఈ నెల 22వ తేదీన దర్యాప్తునకు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకిస్తూ పార్టీ పోరాటాలు నిర్మిస్తుందని, ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో ఉక్కు పాదం మోపటం సరైన పద్ధతి కాదని తక్షణమే ఈ అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా చేయిస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యకు వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు మరియు ప్రజాస్వామికవాదులు గొంతు ఎత్తాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే పోటు రంగారావు పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, అర్షం అశోక్,పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు,రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బాలల రక్షణకు జూలపల్లి భరోసా

మండల స్థాయి కమిటీ ఏర్పాటు

బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం

అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి నిర్ణయం

బడి మానేసిన పిల్లలకు మళ్ళీ బడి బాట

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో నిర్వహించిన ఈ సమావేశంలో బాలల సంక్షేమం,రక్షణకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,బడి మానేసిన పిల్లలు,అనాథల సంరక్షణ,బాలల అక్రమ రవాణా,వేధింపులను పూర్తిగా అరికట్టాలని,దీని కోసం కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని నిర్ణయించారు.ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలల హక్కులను పరిరక్షించాలని,జూలపల్లి మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలంగా తీర్చిదిద్దడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపీవో శేషయ్య సూరి,ఏఎస్ఐ లక్ష్మినారాయణ,లేబర్ ఆఫీసర్ హేమలత,ఏపీడి సత్యనారాయణ,డాక్టర్ ఖలీం,ఏసీడీపీఓ సంపద కుమారి,ప్రొటెక్షన్ ఆఫీసర్ నిర్మల,మండల విద్యా శాఖ నుండి లక్ష్మణ్,మండల సమాఖ్య సభ్యురాలు అనూష,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపెర్వైసర్ తోట లక్ష్మి ్ర, జూలపల్లి మండల సర్పంచ్‌లు,సెక్రటరీలు, డిసిపియు రీచ్ వర్కర్ కల్పన,చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ రమాదేవి,క్యాడర్ ఎన్జీవో నుండి సౌజన్య పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి డి.వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.వేణు మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల దృష్ట్యా కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకూడదని సూచించారు. ఈ చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజల అవసరాలకు అనుగుణంగా మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కోయ శ్రీహర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు 100 నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని, జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆయుష్ వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్ కోరారు. ఏప్రిల్ 14న ఉదయం గంటలు 1000 లకు బస్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని కులసంఘాల నాయకులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎం. రవీందర్ ఆ ప్రకటనలో కోరారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభం

రెండు నెలలు రాకపోకలకు అంతరాయం

ఓదెల,ప్రభాతవార్త:

కాజీపేట్ రైల్వే స్టేషన్ నుండి రామగుండం రైల్వే స్టేషన్ లో ఉన్న కొన్ని అండర్ బ్రిడ్జి లా మరమ్మతు కోసం రైల్వే సంస్థ సుమారు 4 కోట్ల రూపాయల నిధులు కేటాయించగా అందులో ముఖ్యంగా ఓదెల అండర్ బ్రిడ్జిని గుర్తించడంతో శుక్రవారం ఓదెల మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులను స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి లో వర్షాకాలం రాగానే నీరు నిలిచి గ్రామానికి రాకపోకలు లేక రైతులు గ్రామ ప్రజలు వాహనదారు లకు ఇబ్బందులు ఉండేవి అండర్ బ్రిడ్జి మరమత్తులు మూడు ప్రక్కల నీరు పడకుండా పైనుండి రేకుల షెడ్డులు నిర్మాణం పనులు జరుగుచున్నవి కావున ప్రస్తుతం ఓదెల కొమిర గ్రామాల మధ్య 11042026 నుండి అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలకు అంతరాయం కలదు కావున ప్రజలు రైతులు వాహనదారులు సహకరించాలని అధికారులు స్థానిక సర్పంచ్ సతీష్ కాంట్రాక్టర్ కోరారు ఈ ప్రారంభోత్సవంలో పంచాయతి కార్యదర్శి వెంకట లక్ష్మణ్ సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి, బుద్దే రవి, గోలి చంద్రమోళి సూపర్వైజర్ చారి తదితరులు ఉన్నారు



## పి.హెచ్.సి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెల్లడి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పి.హెచ్.సి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న పెయింటింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో సర్పంచ్

పుట్టినరోజు/ఆడంబరాలకు దూరం.. సేవకు అగ్రపీఠం

200 మంది ఉపాధి కూలీలకు తీపి కానుక

గ్రామాభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం

నాంపల్లి సంపత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి

ఆశీర్వదించిన శ్రమ జీవులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు,నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ వైస్ చైర్మన్,తేలుకుంట గ్రామ సర్పంచ్,నాంపల్లి ముద్దుబిడ్డ అయిన సంపత్ కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ఆడంబరాలకు పోకుండా శ్రమజీవుల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవాలనే సత్సంకల్పంతో,ఆయన గ్రామంలోని సుమారు 200 మంది ఉపాధి హామీ పథకం కూలీలకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు.ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడే కార్మికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ,వారితో కలిసి సమయాన్ని గడపడం సర్పంచ్ నిరాడంబరత్వానికి నిదర్శనంగా నిలిచింది.ప్రజా సేవయే పరమావధిగా భావిస్తూ,నిరంతరం గ్రామాభివృద్ధి కోసం తపించే తమ ప్రియతమ సర్పంచ్ స్వయంగా వచ్చి తమను పలకరించడంపై ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు.సంపత్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి స్తూ కార్మికులందరూ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువత పాల్గొని సర్పంచ్ సేవా ధోరణిని కొనియాడారు,ఈ సేవా కార్యక్రమం గ్రామస్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## ఎస్ఎస్సీ ఫలితాల్లో పెద్దపల్లి యువకుడి ఘన కస్టమ్స్ ఇన్స్పెక్టర్ గా లైశెట్టి అఖిల్ కృష్ణ ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎస్ఎస్సీ ఫలితాల్లో పెద్దపల్లి యువకుడి ఘనత లైశెట్టి అఖిల్ కృష్ణ చాటాడు. భారత ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సి) పరీక్షలో 390 మార్కులకు గాను 333 మార్కులు సాధించిన లైశెట్టి అఖిల్ కృష్ణ ఓపెన్ క్యాటగిరిలో కస్టమ్స్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. అఖిల్ కృష్ణ ప్రాథమిక విద్య నుండి హై స్కూల్ విద్య వరకు పెద్దపల్లిలో అభ్యసించారు. హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి అనంతరం చెన్నైలోని వెల్ టెక్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించారు. 2025లో గ్రూప్ 4 పరీక్షలో ఎంపికై ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ (ఓయు)లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. పెద్దపల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ బిక్షపతి కుమారుడు అఖిల్ కృష్ణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి కస్టమ్స్ ఇన్స్పెక్టర్ గా ఎంపికవడం పట్ల పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

# గనులలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు

భద్రతా ప్రమాణాలపై నిపుణుల సూచనలు

అప్రమత్తతతోనే ప్రమాద రహిత గనులు



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం ప్రాంతంలోని ఆర్.జి-1 పరిధిలో గనులలో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు శుక్రవారం ఒక రోజు సదస్సు నిర్వహించారు. టి.టి.సి కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఏరియా ప్రధాన అధికారి సూచనల మేరకు నిర్వహించారు.ఈ సదస్సుకు హైదరాబాద్ కేంద్రానికి చెందిన గనుల భద్రతా విభాగం అధికారి కమలేష్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గనుల్లో పనిచేసేటప్పుడు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై ఆయన సవివరంగా వివరణ ఇచ్చారు. పనిలో నిరక్ష ్యం ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రతి ఉద్యోగి భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.హై టెన్షన్ ఉపకేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి కూడా వివరించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటేనే ప్రమాద రహిత గనులను సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, శిక్షణ కేంద్రం నిర్వాహకుడు అశోక్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఉప ప్రధాన అధికారులు, గనుల ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, భద్రతా సిబ్బంది, విద్యుత్ విభాగానికి చెందిన సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

సర్పంచ్ నర్ల కనకమ్మ పోర్రాజు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని సర్పంచ్ నర్ల కనకమ్మ పోర్రాజు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ నర్ల కనకమ్మ పోర్రాజు, ఉప సర్పంచ్ పర్స లక్ష్మీ ్రశంకర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్ల కనకమ్మ పోర్రాజు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు బలంగా పెరగడానికి ప్రభుత్వం పౌష్టికాహారం అందజేస్తుందని వివరించారు. చిన్నతనం నుంచే చదువుపై ఆసక్తి క్రమశిక్షణ పెంపొందించాలని కోరారు. ఎండల తీవ్రత దృష్ట్యా పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కాటన్ వస్త్రాలు ధరింపజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుపై 5 శాతం రాయితీ

గడువు ఏప్రిల్ 30 వరకు

ఎర్లీ బర్డ్ ఆఫర్‌తో పౌరులకు ఉపశమనం

నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ పిలుపు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఇంటి పన్ను చెల్లింపుదారులకు శుభవార్త. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ఏప్రిల్ 30, 2026లోపు చెల్లించిన వారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం రాయితీ అందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు ముగిసేలోపు తమ పన్నులను చెల్లించాలని ఆమె కోరారు.పన్ను చెల్లింపుల ద్వారా వచ్చే ఆదాయం నగరాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. రహదారులు, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల వంటి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని వివరించారు. పన్నులు సకాలంలో చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ఇంకా, పన్ను చెల్లింపుల కోసం మున్సిపల్ కార్యాలయంతో పాటు ఆన్‌లైన్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సులభంగా చెల్లింపులు చేయవచ్చని సూచించారు.

# హామీలు నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె విరమించే ప్రసక్తే లేదు

ఆర్టిజన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హామీలు నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె విరమించే ప్రసక్తే లేదని ఆర్టిజన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తూళ్ల నాగరాజు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అప్పటి శాసనసభ పక్ష నేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో తమది ప్రజా ప్రభుత్వం అని అధికారంలోకి రాగానే ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండేళ్లు గడుస్తున్నా విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమకు ఏపీఎసఈబీ (ఏపీఎస్.ఈబీ) రూల్స్‌ను అమలు చేయాలని విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని 2016 నుంచి మిగిలిపోయిన కార్మికులను ఆన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఒకే సంస్థలో పనిచేసే వారందరికీ ఒకే రూల్స్ వర్తింపజేసే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ (జేఏసీ) కో కన్వీనర్ ఈ ప్రసాద్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఎస్‌డీ కలీమొద్దిన్, ఎన్ సతీష్‌రావు, ఎస్ రవి, ఎస్ నర్సింగం, సింగమల్ల పాల్గొన్నారు.

# తాళ్ల ధర్మారం గ్రామం అభివృద్ధి పథంలో మరో అడుగు

10 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారం

సర్పంచ్ వినోద లక్ష్మణ్ కృషి

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తాళ్ల ధర్మారం గ్రామం అభివృద్ధి పథంలో మరో అడుగు వేసింది.గ్రామస్తుల చిరకాల స్వప్నం, రవాణా కష్టాల పరిష్కారం దిశగా తాళ్ల ధర్మారం గ్రామంలో మరో అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక సహకారంతో, గ్రామాభివృద్ధిని కాంక్షి ంచే సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్ ఆధ్వర్యంలో 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఘనంగా ప్రారంభించారు.“ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందిస్తున్న నిరంతర సహకారంతో గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.“సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేస్తూ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు.“గ్రామ పాలకవర్గం మరియు అధికారులను సమన్వయం చేస్తూ, ఎమ్మెల్యే ప్రోత్సాహంతో తాళ్ల ధర్మారాన్ని జగిత్యాల జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దలనే పట్టుదలతో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో గ్రామానికి నిధులు తీసుకురావడం జరిగిందని, తాళ్ల ధర్మారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష ్యమని పేర్కొన్నారు. గ్రామస్తుల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచ్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, పంచాయతీ కార్యదర్శి ఆదిత్య రాజ్, ఏ.ఎం.సి డైరెక్టర్ ఏనుగు జోగి రెడ్డి, మాజీ సర్పంచ్లు నల్ల మహిపాల్ రెడ్డి, జూపల్లి మల్లేశం, మాజీ ఎంపీటీసీ నారపాక రామ రమేష్,ఉపసర్పంచ్ బత్తుల పద్మ రాజేష్,వార్డ్ మెంబర్లు పర్వతం జ్యోతి రాజమౌళి, నల్ల సత్యం రెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్, నారపాక శేఖర్, సదాల లతా జగదీష్, భూపతి అనిత నర్సింగ్, గరిగంటి భీమక్క మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

అత్యవసర వేళ గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణాధారం

62వ సారి సేవా స్ఫూర్తి చాటిన నరహరి



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** అత్యవసర సమయంలో స్పందించి మానవత్వాన్ని చాటుకోవడం ఎంత ముఖ్యమో మరోసారి నిరూపించారు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి. సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణీ స్త్రీకిఖి బీ పాజిటివ్ రక్తంఖి అత్యవసరంగా అవసరమని సమాచారం అందిన వెంటనే ఆయన స్పందించారు. ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి ఆమెకు ప్రాణాధారంగా నిలిచారు.ఇది నరహరి చేసిన మొదటి సేవ కాదు. ఇప్పటికే 62 సార్లు రక్తదానం చేసి సమాజ సేవలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఎప్పుడైనా అవసరం ఉంటే ముందుండి సహాయం చేయడంలో ఆయన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఆయన స్పందన ఆదర్శప్రాయమని అభిప్రాయపడుతున్నారు నరహరి చేసిన ఈ సేవ పట్ల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గర్భిణీ ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. సమాజంలో ఇలాంటి సేవా భావం కలిగిన వ్యక్తులు పెరగాలని పలువురు ఆకాంక్షి ంచారు.

# జీపీఓపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, తిమ్మాపూర్ లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పాలనాధికారి పై గురువారం దాడి దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షి ంచాలని పెద్దపల్లి జిల్లా జిపిఓ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనఅత్యంతదురదృష్టకరమైందిగా, ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా భావించాల్సిన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దాడిని కండిస్తూ, మండల జి పి ఓ లు తిరుపతి,స్వామి, అన్వర్, శ్రీనివాస్, స్వాతి,రజిత తదితరులు పాల్గొని తహసీల్దార్ డాక్టర్ రాపెల్లి రాముడు కు వినతి పత్రం ఇచ్చారు విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే జీపీఓలకు రక్షణ కల్పించడంతో పాటు, బాధిత జీపీఓకు తక్షణ వైద్య సహాయం, పూర్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

# గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందజేత

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామపంచాయతీకి ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై నేరళ్ల చందర్ తన తండ్రి లచ్చయ్య, సోదరుడు తిరుపతి స్మారకార్థం బాడీ ఫ్రీజర్ ను శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పాలకవర్గానికి అందజేశారు, సుమారు 60 వేల రూపాయల విలువగల బాడీ ఫ్రీజర్ ను గ్రామానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం, ఉప సర్పంచ్ పల్లపు ఇసాక్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి బాడీ ఫ్రీజర్ ను అందజేసిన నేరళ్ల చందర్ ను సర్పంచి, పాలకవర్గ సభ్యులు శాలువలతో సన్మానించారు.

